ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన

కదంతొక్కిన కార్మికులు

- నగరంలో వాహనాల ప్రదర్శన, సభ - ప్రారంభమైన ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర వర్క్‌షాప్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో రవాణా రంగ కార్మికులు కదం తొక్కారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్క్‌షాప్ ప్రారంభం సందర్భంగా శనివారం కర్నూలు నగరంలో ఆటో, ఇతర వాహనాలతో ప్రదర్శన, సభ నిర్వహించారు. బళ్లారి చౌరస్తా నుంచి ప్రారంభమైన ప్రదర్శన కొత్త బస్టాండ్, రాజ్ విహార్, పెద్ద పార్కు, కంట్రోల్ రూం, స్టేట్ బ్యాంక్ కూడలి మీదుగా ఎస్‌టిబిసి కళాశాల మైదానానికి చేరుకుంది. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య మాట్లాడుతూ దేశంలో రోడ్డు రవాణా రంగం అత్యంత దుర్భర పరిస్థితిలో ఉందన్నారు. వ్యవసాయ రంగం తరువాత ఉపాధి కల్పిస్తున్న రవాణా రంగం ఈ రోజు కునారిల్లే పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలతో రవాణా రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడిందని పేర్కొన్నారు. రవాణా రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని మోటార్ వాహన చట్టానికి సవరణలు తీసుకొచ్చిందన్నారు. ఉబర్, ఓలా వంటి యాప్‌లు డ్రైవర్ల పొట్ట కొడుతున్నాయన్నారు. కేరళలో సవారి పేరుతో ప్రత్యామ్నాయ యాప్ తీసుకొచ్చారని, అలాంటి యాప్ కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. తిరిగి మోటర్ వాహన చట్టానికి సవరణలు చేయాలని, రవాణ రంగ కార్మికులకు సామాజిక సంక్షేమ చట్టం తేవాలని అక్టోబర్ 6న అన్ని రాష్ట్రాల్లో చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రవాణా రంగాన్ని కాపాడుకునేందుకు అఖిల భారత స్థాయిలో ఐక్యంగా పోరాటం సాగిస్తామని, ఆ పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని తెలిపారు. ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యపురెడ్డి మాట్లాడుతూ దేశంలో 10కోట్ల మంది రవాణా రంగ డ్రైవర్లు ఉన్నారని, రవాణా రంగం పరిరక్షణకు అందరూ ఐక్యం కావాల్సి ఉందన్నారు. రవాణా రంగంలో ఆటో డ్రైవర్లు సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారని, వారికి గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లపై అందరూ సంఘటితం కావాలని సూచించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు మాట్లాడుతూ రవాణా రంగం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, అందు కోసం అందరం ఐక్యంగా పోరాటాలు సాగించాలని తెలిపారు. సమావేశంలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్, అధ్యక్షులు శివాజీ, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు సిహెచ్.సుందరయ్య, కోశాధికారి దివాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం పెద్ద మార్కెట్ సమీపంలోని శ్రీలక్ష్మి నరసింహ కళ్యాణ మండపంలో రాష్ట్ర వర్క్‌షాప్‌ను ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. వర్క్‌షాప్‌లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు పాల్గొన్నారు.

అలరించిన కళాకారులు

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ వర్క్‌షాప్ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు తమ పాటలతో అలరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు సుబ్బరాయుడు, లోకేష్, రాజు, నాగస్వామి, బతుకన్న, రాంబాబు "పల్లెలైనా..పట్నాలైనా, సిఐటియు సంఘం మనలను పిలిచింది, ఓ అరుణ పతాకమా గైకొనుమా రెడ్ సెల్యూట్, ఆటోలు నడిపేటివాడా.." అంటూ గేయాలను ఆలపించి కార్మికులను చైతన్య పరిచారు.

సభలో మాట్లాడుతున్న ఆర్.లక్ష్మయ్య

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, రవాణా రంగ కార్మికులు

పటిష్ట భద్రతకు చర్యలు

- మంత్రి బుగ్గన - సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ నుంచి వేదిక స్థలం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎస్పీకి సూచించారు. క్రిష్ణగిరి మండలం లక్కసాగరం పంపు హౌస్ నుంచి 77 చెరువులకు నీరందించే పథకాన్ని ఈ నెల 19న ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రానున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఏర్పాట్లను పరిశీలించారు. జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఎస్పీ కృష్ణకాంత్, జెసి నారపురెడ్డి మౌర్య హాజరయ్యారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడారు. హెలిప్యాడ్ వద్ద లెవెలింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక స్థలం వరకు ఇరువైపులా బ్యారికేడింగ్ చేయించాలని ఆర్ అండ్ బి ఎస్ఇని ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన టెంట్స్, మొబైల్ టాయిలెట్స్, తాగునీటి సరఫరాకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి వేదిక ప్రాంతానికి వచ్చే మార్గంలో రోడ్డు లెవెలింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఎస్ఇకి సూచించారు. రోడ్డు మార్గంలో ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలని తెలిపారు. రోడ్డు వెడల్పును కూడా పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైలాన్ ప్రారంభించే ప్రదేశంలో రోడ్డు మార్గం లెవెలింగ్ చేయించాలని, చుట్టూ డబుల్ బ్యారికేడింగ్ వేయించాలని, ప్రజలకు ఎండ తగలకుండా షామియానా వేయించాలని సూచించారు. పంప్ హౌస్ భవనాన్ని పరిశీలిస్తూ పవర్ సప్లయిస్, మోటార్ కెపాసిటీ, డిశ్చార్జి కెపాసిటీ వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ నాగరాజు, పంచాయతీ రాజ్ ఎస్ఇ సుబ్రమణ్యం, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు, ఇన్‌ఛార్జి ఐసిడిఎస్ పీడీ వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... క్రిష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరందించే పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. అందుకు గాను హెలిప్యాడ్ గుర్తించామని, సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. రోడ్డు వెడల్పు పనులు చేయించాలని అదే విధంగా హెలిప్యాడ్, వేదిక స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన టెంట్స్, మొబైల్ టాయిలెట్స్, తాగు నీరు, వేదిక స్థలం వద్ద చేయాల్సిన డెకరేషన్ ఏర్పాట్లు రేపు సాయంత్రం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ అదేశించారు. హెలిప్యాడ్ వద్ద పవర్ పాయింట్ సప్లయ్ ఈరోజు సాయంత్రం లోపు ఏర్పాటు చేయాలని, పంప్ హౌజ్ వద్ద స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇని అదేశించారు. కడప ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి పత్తికొండ ఎంపిపి నారాయణ దాసు, పత్తికొండ మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, మద్దికేర జడ్పిటిసి మురళీధర్ రెడ్డి తుగ్గలి మండల కన్వీనర్ జిట్టా నాగేష్, వైసిపి నాయకులు బనగాని శ్రీనివాసులు నాగరాజు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల ఆకలి పోరాటం

0- మూడవరోజు కొనసాగిన ఆందోళన

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని మూడో రోజు శనివారం ఆకలిపోరాటం పేరుతో ఆందోళన చేశారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్ల 3వ రోజు ఉద్యమానికి క్లాప్ డ్రైవర్స్ నాయకులు ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు. పున్నమి గెస్ట్ హౌస్ వెనకాల క్లాప్ ఆటోలు నిలబడు స్థలం నుండి క్లాప్ డ్రైవర్లందరూ ఆర్ఎస్ రోడ్డు, ఎస్‌బిఐ సర్కిల్ మీదుగా ర్యాలీగా వచ్చి కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు ముందు ధర్నా చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు(విజయ్), సిఐటియు న్యూసిటీ అధ్యక్షులు ఆర్.నరసింహులు మాట్లాడుతూ కష్టపడి పని చేస్తున్న క్లాప్ డ్రైవర్లకు 4 నెలల నుండి 8 నెలల వరకు జీతాలు లేకపోవడం బాధాకరమన్నారు. రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు ఇవ్వక పోగా అలాగే ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం డ్రైవర్లకు రూ.18500 ఇఎస్ఐ, పిఎఫ్, వీక్లీ ఆఫ్‌లు, పని భద్రత కల్పించాలన్నారు. ఉన్నవాటిని అమలు చేయకుండా 2 సంవత్సర కాలం నుండి క్లాప్ డ్రైవర్ల జీవితంలో కట్ చేస్తున్నారన్నారు. వారి అకౌంటులో వేయడం లేదని తెలిపారు. కార్మికులకు వీక్లీ ఆఫ్ అగ్రిమెంటులో ఇవ్వాలని, ఉన్న ప్రభుత్వ సంస్థల లోనే అమలు చేయక పోవడం బాధాకరమన్నారు. వీటి కోసం ఉద్యమిస్తున్న కార్మికులపై రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు అగ్రిమెంట్ అమలు చేయకపోగా పనిచేయాలని వేధిస్తున్నారన్నారు. మా కడుపులుకొట్టి వైసిపి ప్రభుత్వ పెద్దలు వారు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పొట్టలు నింపుకుంటున్నారన్నారు. క్లాప్ ఆటో కార్మికులకు జీతాలు ఇప్పించకుండా వారి కుటుంబాలను ఉపవాసం ఉంచడం, వైసిపి ప్రభుత్వానికి, మునిసిపల్ అధికారులకు మానవత్వం లేదని నిరూపించుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వ పెద్దలు, మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని క్లాప్ డ్రైవర్స్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి వారి కుటుంబాలు ఆకలి బాధతో అలమటించకుండా ఆదుకోవాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు వరకు డ్రైవర్లు ఉద్యమిస్తూనే ఉంటారన్నారు. ఈ నెల19 లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే 20 తేది నుండి క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

బాబు అరెస్టుపై నిరసనలు...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు నంద్యాలలో ఆయన బస చేస్తున్న బస్సు దగ్గరకు వచ్చి అరెస్టు చేశారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపథ్యంలో రాష్ట్ర బంద్ కు టీడీపీ పిలుపునిచ్చిన తరుణంలో పోలీసులు టీడీపీ నాయకులపై నిర్బంధం ప్రదర్శించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిసెట్టి వెంకటేశ్వర్లును పోలీసులు కర్నూలులో హౌస్ అరెస్ట్ చేశారు. బంద్ చేపట్టేందుకు బయటకు వచ్చిన టీడీపీ జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడును మౌర్య ఇన్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వైపు జిల్లా వ్యాప్తంగా టీడీపీ బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పాఠశాలలకు సెలవు ప్రకటించారు. కొన్ని దుకాణాలు స్వచ్ఛందంగా మూసి వేయగా తెరచి ఉంచిన వాటిని టీడీపీ నాయకులు మూసి వేయించారు. బస్సులు మాత్రం యథావిధిగా తిరిగాయి. రిలే నిరాహారదీక్షలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి.

ప్రాజెక్టులకు ఆగిన వరద...

జిల్లాలోని ప్రాజెక్టులకు వరద నీటి ప్రవాహం ఆగింది. ఎగువన వర్షాలు కురవకపోవడంతో శ్రీశైలం జలాశయానికి ఎగువ నుండి చుక్క నీరు కూడా రావడం లేదు. ఎగువన వర్షాలు కురవకపోవడంతో తుంగభద్ర జలాశయానికి అతి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతోంది. క్రమంగా ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గుతోంది.

క్లాప్ డ్రైవర్ల ఆందోళన...

రాష్ట్ర ప్రభుత్వం చెత్త సేకరణ కోసం ఉన్న క్లాప్ డ్రైవర్లు ఆందోళన చేపడుతున్నారు. తమకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కర్నూలు నగరంలో మూడు రోజులుగా క్లాప్ డ్రైవర్లు ఆందోళన బాట పట్టారు. వేతనాలు ఇవ్వకుంటే ఎలా జీవనం సాగించాలని ప్రశ్నిస్తున్నారు.

అవీ..ఇవీ..అన్నీ...

జిల్లా వ్యాప్తంగా పలు రంగాల కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంజినీర్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులు అర్పించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో దళిత రక్షణ యాత్రలు నిర్వహించారు.

మన్సూర్ రహ్మాన్‌ను సన్మానిస్తున్న అవాజ్‌కమిటీ నాయకులు

మన్సూర్ రహ్మాన్ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని ప్రముఖ ప్రొఫెసర్ మన్సూర్ రహ్మాన్, ఆయన సతీమణి ప్రొఫెసర్ అఖ్తర్ బేగంను ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వారి స్వగృహంలో శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ నగర అధ్యక్ష, కార్యదర్శులు పి. ఇక్బాల్ హుస్సేన్, మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ కర్నూలు పేరును నలుదిక్కులా విస్తరింపజేసి, కర్నూలు చరిత్రను ప్రఖ్యాతులను విజయవాడ నడిబొడ్డున కర్నూలు వైభవం, విశిష్టత అనే సదస్సును ఏర్పాటు చేశారన్నారు. కవులను, కవయిత్రులను, ప్రొఫెసర్లను, విప్లవ రచయితలను ప్రోగ్రెసివ్ ఐడియా విధానాలు ఉన్న అందరిని ఒకచోటచేర్చడం గొప్ప విషయమన్నారు. మన్సూర్ రహ్మాన్ ఆయన సతీమణి అఖ్తర్‌బేగం రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును పొందడం అభినందనీయమన్నారు. విద్యార్థులను ఎంతో క్రమశిక్షణగా నేటి బాలలే రేపటి భావి పౌరులని భావించి వారిని తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రహ్మాన్‌దంపతుకు అవాజ్ కమిటీ అభినందనలు తెలిపింది. రాబోవు కాలంలో మన్సూర్ రహ్మాన్ దంపతులు , వారి కుటుంబం ఇంకా గా ఎదుగుతూ మరెన్నో అవార్డులు ,రివార్డులు పొందాలని, మనసారా ఆవాజ్ కమిటీ కోరుకుంటుందని తెలిపారు. ఆవాజ్ గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్, నగర ఉపాధ్యక్షులు, రిటైర్డ్ టీచర్ చాంద్ బాషా, నగర నాయకులు ,షేక్ అబ్దుల్ నయీమ్,షేక్ మొహమ్మద్ ఇలియాస్, షేక్ ఇంతియాజ్, బాష, షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బురాన్ దొడ్డి జగనన్న కాలనిలో తనిఖీ

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలోని బురాన్‌దొడ్డి జగనన్న కాలనీలో ఇంచార్జి ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎఇ సుమంత్, సిబ్బంది రంగన్న, నాగేష్ లు తనిఖీ చేశారు. ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసుకువాలని లబ్ధిదారులతో పేర్కొన్నారు. సకాలంలో బిల్లులు అందించేందుకు తగిన చర్యలు చేపడతామని చెప్పారు.

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

జిజిహెచ్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ సి-ఆర్మ్ (మిషన్) ప్రారంభం

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో సి-ఆర్మ్ మిషన్లను ఆస్పత్రి సూపరెంటెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రిలోని ఎపి ఎంఎస్ఐడిసి ఆధ్వర్యంలో 4 సి-ఆర్మ మిషన్స్‌ను ఆర్థోపెడిక్, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, న్యూరో సర్జరీ విభా గాలలో పరికరాలు (మిషిన్) అందు బాటులోకి తీసుకొచ్చమని తెలిపారు. సి-ఆర్మ్‌ను ఇది ఎక్స్-రే మూలాన్ని ఒక చివర , డిటెక్టర్‌ను మరొక వైపు కనెక్ట్ చేయడానికి ఉపయోగిస్తామని తెలిపారు. ఇతర సంక్లిష్టమైన సర్జికల్, పెయిన్ మేనేజ్‌మెంట్ , అత్యవసర విధానాలు, కార్డియాక్ , యాంజియోగ్రఫీ అధ్యయనాలు, స్టెంట్‌లు లేదా సూది ప్లేస్‌మెంట్‌లతో సహా చికిత్సా అధ్యయనాలలో సి.ఆర్మ్ మెషీన్‌లు విస్తృతంగా ఉపయోగించబడతాయని తెలిపారు. అధిక-రిజల్యూషన్ ఎక్స్-రే చిత్రాలను ప్రారంభిస్తుందన్నారు. తద్వారా సర్జన్లు రోగికి మెరుగైన ఫలితాలతో మరింత ఖచ్చితమైన విధానాలను చేయగలరని అన్నారు. సిఆర్మ్ సిస్టమ్‌లు కూడా మొబైల్ , రోగి మొత్తం శరీర చిత్రాలను అవసరమైన విధంగా వివిధ కోణాల నుండి తీయడానికి సర్జన్‌కు చాలా సౌలభ్యాన్ని అందిస్తాయని తెలిపారు. ఆసుపత్రిలోని సి ఆర్మ్ మిషన్ల ద్వారా పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. గ్యాస్ట్రో ఎంటరాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మోహన్ రెడ్డి, సిఎంఒ డాక్టర్ రోహిత్ రెడ్డి, డిపార్ట్మెంట్ డి ఎం పీజీస్, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ బిలాల్, డాక్టర్ రవితేజ, డాక్టర్ మనోజ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ట్రో ఎంట్రాలజీ సిఆర్మ్ (మిషన్) ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటరంగారెడ్డి, తదితరులు

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం కల్లూరు అర్బన్‌లో కాగడాల ప్రదర్శన టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహనికి పూలమాలవేసి అక్కడి నుండి ఇందిరమ్మ కట్ట వరకు కాగడాలు, కొవ్వొత్తులు పట్టుకుని టిడిపిశ్రేణులతో కలిసి గౌరు చరిత ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, కాగడాలతో, కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రాబర్ట్ రాజు రాంబాబు ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎన్ వి రామకృష్ణ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి కల్లూరు అర్బన్ నాయకులు కాసాని మహేష్ గౌడ్, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు బాబు రాజ్,మైనారిటీ నాయకులు బషీర్, మౌలాలి, ఇబ్రహీం, రవి ప్రకాష్ రెడ్డి జయన్న, పీజీ వెంకటేష్, పోలిరెడ్డి, లక్ష్మీపురం పుల్లారెడ్డి మారెన్న సల్కాపురం దేవేందర్ రెడ్డి ధనుంజయ అంజి పాల్గొన్నారు.

మట్టి వినాయకునితో పర్యావరణాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

మట్టి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టిద్దాం- పర్యావరణాన్ని కాపాడుకుందం అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ, డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష, జిల్లా కార్యదర్శి నగేష్, జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాష, అబ్దుల్లా, నాయకులు వినాకుని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వాడకుండా అందరం మట్టి వినాయకుని విగ్రహాలను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. వాతావరణం కలుషితం కావడం వల్ల భూమి వేడెక్కి వరదలు భారీగా కురవడం లేదంటే వర్షాలే లేకుండా పోవడం అతివృష్టి అనావృష్టి సంబవిస్తాయన్నారు.కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయని, వాటివల్ల మనుషుల జీవనానికే ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. ప్రజలందరూ అడవులను నరకడం, ప్లాస్టిక్ వాడడం, వాతావరణాన్ని కలుషితం చేయడం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలని భారీగా ఉపయోగించడం ద్వారా పర్యావరణం కలుషితమైపోతుందని తెలిపారు. సంతోషంగా ఆహ్లాదకరంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వాడకంతో అవి మట్టిలో కలిసిపోకుండా ఉండడం ద్వారా పర్యావరణం పాడవుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోలేని పరిస్థితి రావటం వల్ల ఈరోజు కొత్త వైరస్ లు పుట్టుకు రావడం, భూమిపై 50 డిగ్రీల ఉష్ణోగ్రత పెరగడం దాని ఫలితంగా భారీ వర్షాలు, వర్షాలే లేకుండా పోవడం జరిగి జీవరాశులన్నింటికీ ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగంగా మట్టి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు.

వెంకటస్వామి భౌతిక కాయం వద్ద సిపిఎం, సిఐటియు నాయకులు నివాళి

వెంకటస్వామి మృతి పార్టీకి తీరని లోటు

సంతాపం తెలిపిన సిపిఎం ,సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : సిపిఎం శరీన్ నగర్ నాయకులు పి.వెంకటస్వామి(53) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. పి వెంకటస్వామి మతి పట్ల సిపిఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. వెంకటస్వామి భౌతికకాయాన్ని సిపిఎం నాయకులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ జిల్లా నాయకులు ఎం. గోపాల్ లు సందర్శించి నివాళు లర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి టి రాముడు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయిబాబా, కె సుధాకరప్ప, నగర కమిటీ సభ్యులు జి.ఏసు మహమ్మద్ రఫీ, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్, పద్మ, మట్టి పని మేస్త్రీలు ఎంజె. ఈశ్వరమ్మ, కృష్ణ శ్రీనివాసులు, రామాంజనేయులు వెంకట స్వామి భౌతిక కాయాన్ని సందర్శించారు. వారు మాట్లా డుతూ పి. వెంకటస్వామి గత పది సంవత్సరాలుగా సిపిఎం సభ్యుడుగా ఉంటూ 29, 30, 31వ వార్డులో ఉన్న ప్రజల సమస్యలపై పనిచేశారన్నారు. కెవిపిఎస్ సంఘంలో దళితుల సమస్యల పరిష్కారానికి, మట్టి పని మేస్త్రిగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడారన్నారు. అంకితభావం కలిగిన కార్యకర్త మరణం సిపిఎంకు తీరని లోటు అని తెలిపారు. వెంకటస్వామి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మెడికవర్ ప్రత్యేక ప్యాకేజీ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్థికమంత్రి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మెడికవర్ హాస్పి టల్స్ కర్నూలు ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భం గా హృదయ సంబందితమైన ప్రత్యేక ప్యాకేజీ పోస్టర్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం ఎప్పటికప్పుడు ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచు కొని ఇలా ంటి ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొనిరావడం చాలా సంతోష కరమ న్నారు. ఇందులో భాగంగా రూ. 14000 విలువ చేసే సిటి ఆంజి యోగ్రామ్ కేవలం రూ. 7999, రూ. 3000 విలువచేసే ఆర్‌బిఎస్, యురి యా, క్రియా టినైన్, ఇసిజి, టుడిఇకో, కార్డియాలజీ కన్‌సల్టేషన్ కేవలం రూ. 599 అందిస్తు న్నారని, ప్రజలందరూ ఈ సదవకాశాన్ని విని యోగించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. కోవిడ్‌లో వీరు చేసిన సేవలు మరువలేనివని, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మెడికవర్ హాస్పి టల్స్ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ వై.మహేశ్వర్‌రెడ్డి హాస్పిటల్స్‌లోని ప్రత్యేకతలను మంత్రికి వివరించారు. సెంటర్ హెడ్ పి. నీలారెడ్డి పాల్గొన్నారు.

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం

పంట నష్టపరిహారమివ్వాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - మంత్రాలయం

పంటలను పరిశీలిస్తున్న నాయకులు

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పంట నష్ట పరిహారమివ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. శనివారం మంచాల గ్రామ సమీపంలో రైతు నర్సిరెడ్డి సాగు చేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఏడాది అనావృష్టి వల్ల కరువు ఏర్పడి పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతు నర్సిరెడ్డి వాపోయారన్నారు. తక్షణమే పంటనష్టం పరిహారం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కౌలు రైతుకు ఈ-క్రాప్ చేసి పరిహారం ఇవ్వాలని రైతు కోరారు. దాదాపు 9 ఎకరాలను ఎకరాకు రూ.8 వేల చొప్పున కౌలుకు తీసుకొని రెండేళ్లుగా సాగు చేస్తున్నాని నర్సిరెడ్డి తెలిపారని అన్నారు. గతేడాది నకిలీ పత్తి విత్తనాల వల్ల పంట రాలేదని, రూ.3 లక్షల అప్పులు మిగిలాయని గోడు వెళ్లగక్కారని తెలిపారు. కనీసం ఈ ఏడాదైనా మంత్రాలయాన్ని కరువు మండలంగా ప్రకటించి రూ.30 వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజ్, వ్యకాస నాయకులు ప్రాణేష్, కెవిపిఎస్ నాయకులు అంజి, వీరేష్ పాల్గొన్నారు.

మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం..

- డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. డివైఎఫ్ఐ పట్టణ కమిటీ అధ్వర్యంలో శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వాతావరణం కాలుష్యమై జీవావరణానికి ప్రమాదకరంగా మారిందన్నారు. డివైఎఫ్ఐ నాయకత్వానికి అభినందించారు. అనంతరం డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, నాగరాజ్ మాట్లాడారు. ప్రస్తుతం పర్యావరణం కాలుష్యం తీవ్రస్థాయిలో ఉందని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మట్టి గణపతిని ప్రతిష్టించి ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను దూరంగా ఉంచాలని కోరారు. డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు వెంకటేష్, మోహన్, నాయకులు సతీష్, జమీర్, భారత్ పాల్గొన్నారు.

పిఎం కిసాన్ డబ్బులు రాలేదని..
- ఎంపిఇఒపై దాడి...

ప్రజాశక్తి-ఆలూరు

పిఎం కిసాన్ రాలేదని విధి నిర్వహణలో ఉన్న ఎంపిఇఒపై దాడి చేసిన ఘటన శనివారం పెద్దహోతూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు ఎంపిఇఒ దూదేకుల సుభాష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... దూదేకుల సుభాష్ నాలుగేళ్లుగా పెద్దహోతూరు గ్రామంలో ఎంపిఇఒగా విధులు నిర్వహిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన హరిజన తిక్కయ్య, ఆయన కుమారుడు సచివాలయ వాలంటీర్ నాగరాజు కలిసి పిఎం కిసాన్ తమకు రాలేదని శుక్రవారం సుభాష్‌తో వాగ్వాదానికి దిగి రాత్రి రైతు భరోసా కేంద్రం ఆవరణలో ఎంపిఇఒపై దాడి చేసినట్లు తెలిసింది. శనివారం బాధితుడు సుభాష్ విలేకరులతో మాట్లాడారు. ఈకేవైసీ చేయకపోవడం వల్ల పిఎం కిసాన్ రాలేదని తెలిపారు. విషయం చెబుతున్నా మద్యం మత్తులో హరిజన తిక్కయ్య, నాగరాజు దాడి చేశారని చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని భద్రత కల్పించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు : డీఎస్పీ

ప్రజాశక్తి - హోళగుంద

గణేష్ ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఉత్సవ కమిటీ సభ్యులు, మండల ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గణేష్ ఉత్సవాల్లో అల్లర్లకు తావివ్వకుండా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. పోలీసుల అనుమతి మేరకే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. హిందువులు, ముస్లింలు కలిసిమెలిసి ప్రతి పండగను జరుపుకోవాలని తెలిపారు. ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నందవరం : శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో మత పెద్దలతో పీస్ (శాంతి) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. వినాయక విగ్రహాలు పెట్టినప్పటి నుంచి నిమజ్జనానికి వెళ్లే వరకు వినాయక మండలి సభ్యులు, పెద్దలు విగ్రహాల దగ్గర ఉంటూ ఎలాంటి అల్లర్లు, గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.

పిచ్చికుక్క దాడిలో బాలునికి గాయాలు

ఆలూరు : మండలంలోని హత్తిబెళగల్ గ్రామంలో శనివారం పిచ్చి కుక్క దాడిలో మౌలా హుసేన్ అనే ఆరేళ్ల బాలునికి తీవ్ర గాయాలయ్యాయి. ఖాదర్ బాష కుమారుడు మౌలా హుసేన్ ఇంటి ఆవరణలో ఆడుకొంటుండగా ఒక్కసారి పిచ్చికుక్క దాడి చేసింది. మౌలా హుసేన్ తలకు గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆలూరు ఆస్పత్రికి తరలించారు.

పార్టీ అభివృద్ధికి కృషి

- వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా

ప్రజాశక్తి - హోళగుంద

వైసిపి అభివృద్ధికి కృషి చేస్తానని వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడూ పార్టీ కోసమే పని చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ సహకారంతో నాలుగో సారి కూడా తనకు మండల కన్వీనర్ పదవి దక్కడం గర్వంగా ఉందన్నారు. అంతకుముందు వైసిపి నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. ఎంపిపి తనయుడు ఈషా, మండల సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, ఎంపిటిసి మల్లికార్జున, మేలగిరి, ఎల్లార్తి దర్గన్న, ఎస్‌కె.గిరి పాల్గొన్నారు.

వైసిపి మండల అధ్యక్షులుగా ప్రహ్లాద చారి

ప్రజాశక్తి - కౌతాళం

ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశాయి ప్రహ్లాద చారిని వైసిపి మండల అధ్యక్షులుగా నియమించారు. శనివారం ఆయన మాట్లాడారు. రాంపురం రెడ్డి సోదరులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాజకీయాలకు కొత్త అయినా కీర్తిశేషులు, వైసిపి మండల సీనియర్ నాయకులు దేశాయి కృష్ణ కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో మండల ప్రజలకు చేరువ కావడానికి ఎంతో సమయం పట్టదన్నారు. మండలంలోని గ్రామ నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలు పెంచుకొని రాబోయే ఎన్నికల్లో బాలనాగిరెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు.

వైసిపి మండల అధ్యక్షులుగా బెట్టన్న గౌడ్

ప్రజాశక్తి - కోసిగి

వైసిపి మండల అధ్యక్షులుగా బెట్టన గౌడ్ ఎంపికయ్యారు. శనివారం ఆయన మాట్లాడుతూ... రాంపురం రెడ్డి సోదరులకు రుణపడి ఉంటామని తెలిపారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి వైసిపి గెలుపునకు తోడ్పాటునందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, నాయకులు వైప్రదీప్ రెడ్డికి, ధరణీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కోసం కృషి చేస్తామని చెప్పారు.

పంట కాలువలు నిర్మించాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ
- గుండ్లకొండ వద్ద హంద్రీనీవాకు స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగునీరివ్వాలి
- డిఆర్ఒ, హంద్రీనీవా ఎస్ఇకి వినతి

ప్రజాశక్తి - దేవనకొండ

హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగు నీరివ్వాలని, మండలంలోని చెరువులన్నింటినీ హంద్రీనీవా నీటితో నింపాలని, పంట కాలువల నిర్మాణం చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లో డిఆర్ఒకు, హంద్రీనీవా ఎస్ఇలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ, జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి మాట్లాడారు. రాయలసీమ కరువు, ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం చేపట్టారని తెలిపారు. హంద్రీనీవా కాలువ ద్వారా వెనుకబడిన కర్నూలు జిల్లాలో 82 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆయకట్టును నిర్దేశించిందని చెప్పారు. బాగా వెనుకబడిన, మరే ఇతర సాగునీటి వనరులు లేని దేవనకొండ మండలంలో 42 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు రూపకల్పన చేశారన్నారు. హంద్రీనీవా మొదటి ఫేజ్‌లో కర్నూలు జిల్లా ఉందని తెలిపారు. పందికోన రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం, రిజర్వాయర్ నుంచి ప్రధాన కాలువలు పూర్తి చేశారు తప్ప పంట కాలువల నిర్మాణం చేపట్టలేదని, అందువల్ల నిర్దేశిత లక్ష్యం నెరవేరలేదని చెప్పారు. హంద్రీనీవా కింద కర్నూలు జిల్లాలోని దేవనకొండ, పత్తికొండ, ఆస్పరి తదితర మండలాల్లో పంట కాలువల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అవసరమైన నిధులు కేటాయించి నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని కోరారు. హంద్రీనీవా ద్వారా మండలంలోని ఎక్కువ గ్రామాలకు సాగునీరు వినియోగించుకునేందుకు ప్రభుత్వం నుంచి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేయాలని కోరారు. గుండ్లకొండ నుంచి కోటకొండ వరకు గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బంటుపల్లి, చెల్లెలి చెలిమిల, బేతపల్లి, బండపల్లి, వెంకటాపురం, పల్లెదొడ్డి, మాచాపురం వంటి 12 గ్రామాల్లో 20 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదన ఇరిగేషన్ శాఖ, ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పారు. హంద్రీనీవా కాలువ పనులు పాలకుర్తి నుంచి తెర్నేకల్ వరకు, కప్పట్రాళ్ల దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే కాలువ తవ్వాలని కోరారు. మండలంలోని చెరువులన్నింటినీ నింపాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు, రైతులు తిప్పన్న, మొట్టే ఆంజనేయులు, మాదాల మార్కండేయులు, మోహిద్దీన్ సాబ్, జయచంద్ర పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

వృద్ధురాలి ప్రాణాలు కాపాడిన ఖాకీలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో విసుగు చెంది ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఓ వృద్ధురాలి ప్రాణాలను పోలీసులు కాపాడారు. ఆదోని పట్టణంలోని గణేష్ సర్కిల్‌లో నివాసముంటున్న మాదిగుండు వీరన్న భార్య మాదిగుండు లక్ష్మిదేవమ్మకు 75 ఏళ్లు. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆస్తి పంపకాలు, ఆర్థిక పరిస్థితుల విషయాల్లో తరచూ గొడవలు పడుతుంటే చూడలేక ఇంట్లో చెప్పకుండా రెండురోజుల క్రితం మంత్రాలయం వచ్చారు. బృందావన గార్డెన్ వద్ద భిక్షాటన చేస్తూ రెండు రోజులు గడిపారు. శనివారం తుంగభద్ర నదిలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు గమనించిన కొందరు ఎస్ఐ వేణు గోపాల్ రాజుకు సమాచారం అందించారు. స్పందించిన ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ కృష్ణను అక్కడికి పంపించారు. స్పృహ తప్పిన వృద్ధురాలిని స్థానిక వైద్యుల వద్దకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం 108 ద్వారా ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి హెడ్ కానిస్టేబుల్ కొదండరామిరెడ్డి, సురేంద్ర సహకారంతో తరలించారు. అక్కడ వైద్యం అందించిన తర్వాత స్పృహలోకి రాగానే కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకుని రాత్రి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించారు. వృద్ధురాలి ప్రాణాలు కాపాడిన ఎస్ఐకి, సిబ్బందికి రివార్డు కోసం ఎస్పీకి సిఫారసు చేస్తామని సిఐ శ్రీనివాసులు తెలిపారు.

ఆస్పత్రిలో చేర్పించిన పోలీసులు

ఫ్రీలిటిగెంట్ విలేజ్‌గా అయ్యకొండ

- గ్రామాన్ని సందర్శించిన వివిధ శాఖల అధికారులు
- సమస్యలు తెలుసుకున్న లీగల్ సెల్ అడ్వయిజర్లు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని అయ్యకొండ గ్రామాన్ని ఎలాంటి సమస్యలూ లేని ఫ్రీలిటిగెంట్ విలేజ్‌గా అధికారులు గుర్తించారు. శనివారం గ్రామాన్ని స్త్రీ, శిశు సంక్షేమ, సోషల్ వెల్ఫేర్, రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన అధికారులు, న్యాయ సేవా సదన్ లీగల్ సెల్ అడ్వయిజర్లు, ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సభ ఏర్పాటు చేసి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామంలో డ్రెయిన్లు వేయాలని అధికారులను గ్రామస్తులు కోరారు. గ్రామస్తులు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలను ఆయా శాఖల ద్వారా సమయం చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ నాగేష్, ఎస్ఐ తిమ్మారెడ్డి, లీగల్ సెల్ అడ్వయిజర్లు సూరజ్ నబీ, రవి పాల్గొన్నారు.

నాలుగోసారీ విజయం నాదే

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి
- పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - కౌతాళం

వచ్చే ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గం నుంచి నాలుగోసారి కూడా విజయం తమదేనని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 95 శాతం అమలు చేశారని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామన్నారు. సాగునీటి పథకాలు మంజూరు చేసి నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, మంత్రాలయం, పెద్దకడబూరు మండలాల్లోని రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. అనంతరం 282 కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. దాట్ల కృష్ణంరాజు, వీర సేనా రెడ్డి, దేశాయి ప్రహ్లాదచారి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ నాగరాజు గౌడ్, లక్ష్మిరెడ్డి, ఏకం రెడ్డి, సర్పంచి పాల్ దినకరన్, జడ్‌పిటిసి రాధా ప్రియదర్శిని, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, రామన్న గౌడ్, హాల్వి చెన్నప్ప, బసవ ప్రభు, మాజీ సర్పంచి అవతారం, ఉప సర్పంచి తిక్కయ్య, ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. **కోసిగిలో** సర్పంచి ఎస్.అయ్యమ్మ అధ్యక్షతన ఎంపిపి ఈరన్న, రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డితోనే ఢీకొట్టి ముచ్చటగా మూడోసారి ఓడిస్తానని సభాముఖంగా సవాల్ విసిరారు. రూ.22 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో రంగప్ప గట్టు, పైపులైన్ పనులకు భూమి పూజ చేశారు. బీరప్ప దేవాలయం వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిని ప్రారంభించారు. 6వ వార్డులోని రంగప్ప గట్టు వద్ద రూ.22 లక్షలతో సిసి రోడ్డు, డ్రెయినేజ్ కాలువలను ప్రారంభించారు. జడ్‌పిటిసి పవిత్ర పాటిల్, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, వైసిపి మండల అధ్యక్షులు బెట్టనగౌడ్, ఆదినారాయణ శెట్టి, నాడిగేని నాగరాజు, మాణిక్యరాజు, జగదీష్ స్వామి, రాజేష్ పాల్గొన్నారు.

కౌతాళంలో మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

రానున్న రోజుల్లో టిడిపిదే అధికారం

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కా రెడ్డి, గౌరు వెంకట రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, గౌరు వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కోసిగిలో తిక్కారెడ్డి ఆధ్వర్యంలో 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథులుగా తిక్కారెడ్డి, గౌరు వెంకటరెడ్డి, ఎన్నికల అబ్జర్వర్ శివబాల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. అవినీతే జరగని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అత్యంత అవినీతి పరుడైన జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేస్తూ చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి, జైలులో నిర్బంధించడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబును సుదీర్ఘకాలం జైలులో ఉంచి 2024 ఎన్నికలకు లేదా ముందస్తు ఎన్నికలకు వెళ్లి టిడిపిని, చంద్రబాబును ఓడించి మరోసారి ముఖ్యమంత్రి కావడం కోసం జగన్ కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ జ్ఞానేష్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి నాడిగేని అయ్యన్న, తెలుగు యువత రవితేజ శెట్టి, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహదేవ్, మండల ఉపాధ్యక్షులు కొండగేని వీరారెడ్డి, టౌన్ అధ్యక్షులు పంపాపతి, బెళగల్ సిద్దప్ప గౌడ్, వక్రాని కృష్ణ, నాడిగేని నర్సిరెడ్డి, పవన్ కుమార్ పాల్గొన్నారు. **ఆలూరులో** మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. కోట్ల సుజాతమ్మ, దేవనకొండ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా చంద్రబాబును జైలుకు పంపడం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అనంతరం రాత్రి టిడిపి కార్యాలయం నుంచి కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన చేపట్టారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, టిడిపి పార్లమెంటు అధ్యక్ష, కార్యదర్శులు ముంతాజ్ బేగం, ఈడిగ సుకన్య దేవి, అశోక్ యాదవ, టిడిపి సీనియర్ నాయకులు రంగన్న, ఉచ్చ వీరప్ప, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, మల్లయ్య, వీరేశ్, వడ్డె పెద్దయ్య, రాజా సాబ్, సర్పంచులు భాస్కర్, ఎంపిటిసిలు తిమప్ప, కమల్ సాహెబ్ పాల్గొన్నారు. **ఆదోనిలో** టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కాగడాల ప్రదర్శన చేపట్టారు. ఆదోనిలోని ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి భీమాస్ సర్కిల్ వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ గాజుల ఆదెన్న హాజరయ్యారు. లీగల్ అడ్వయిజర్ వైఆర్.మల్లికార్జున, నాయకులు భూపాల్ చౌదరి, బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, వాల్మీకి వెంకటేష్, కృష్ణారెడ్డి, బసాపురం రామస్వామి, దిలీప్, ప్రతాప్ రెడ్డి, మదిరే వీరేష్ ఉన్నారు. ఆదోనిలో టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షకు అడ్వకేట్లు వైఆర్.మల్లికార్జున, సుందర్ సింగ్, జి.పరమేష్, జి.కృష్ణ సంఘీభావం తెలిపారు. టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ గాజుల ఆదెన్న, ఉమాపతి నాయుడు మాట్లాడారు. అడ్వకేట్లు కె.రామాంజనేయులు, పి.ఈరన్న, ఎమ్.డి.రెహమాన్, వీరన్న నాయుడు, పి.రాజేంద్రప్రసాద్, వై.దేవరాజ్, నాగేంద్రయ్య, ఈ.రామాంజనేయులు, ఎస్‌వి.మల్లికార్జున, కె.శ్రీధర్, బి.నాగరాజు, బి.మస్తాన్ వలీ, రంగన్న, కె.తాయన్న, షాబాజ్‌లు దీక్షల్లో కూర్చున్నారు. నాయకులు మారుతీ రావు, రామస్వామి, రామకృష్ణ, శివప్ప, బుద్ధారెడ్డి, వెంకటేష్, గోవిందప్ప, బజారప్ప, రాము, మురళీ, రామాంజిని, శేఖర్, రంగన్న పాల్గొన్నారు. రణమండల కొండ 500 మెట్లు మోకాళ్ల నడకన నాయకులు వివిఎం.గోపాల్ ఎక్కి నిరసన చేపట్టారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ మాట్లాడారు. నాయకులు గుడిసె శ్రీరాములు, గుడిసె రామకృష్ణ, మురళీ, భరత్ పాల్గొన్నారు. అలాగే ఆదోని పెద్ద మసీదు నిర్వహణ కమిటీ ఛైర్మన్ సౌదీ రావూఫ్ ఆధ్వర్యంలో ముస్లిం, మైనార్టీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి మరో గ్రూపుగా ఉన్న నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. టిడిపి సీనియర్ నాయకులు మదిరె భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావూఫ్ మాట్లాడారు. ఫక్రుద్దీన్, ఎమ్.డి.హుస్సేన్, వలీబాష, జిలాన్ బాష, నిస్సార్ అహ్మద్, నబీషా, మహ్మద్ ఇషాఖ్, తేజ, సమ్మద్, ఎస్.ఖాజా, కె.ఖాదర్ బాష, పి.షేక్షావలీ, మహబూబ్ బాషా, డి.ఇస్మాల్, జావీద్ దీక్షల్లో కూర్చున్నారు. టిడిపి సీనియర్ నాయకులు సోమశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, మద్దికెర రామకృష్ణ, నారాయణపురం షాషావలీ, రాముడు, మదిరె గోవిందా పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** నాలుగో రోజూ దీక్షలు చేపట్టారు. నాయకులు దయాసాగర్, కొండయ్య చౌదరి, రంగస్వామి గౌడ్, మహబూబ్ బాషా, మల్లికార్జున, మాజీ ఎంపిపి శంకరయ్య, బేతాళ బడేసాబ్, మిఠాయి నరసింహులు, కలీముల్లా, తురేగల్ నజీర్ అహ్మద్, బందే నవాజ్ పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని హాల్వి గ్రామంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు మాట్లాడారు. టిడిపి కోసిగి మండల నాయకులు ముత్తు రెడ్డి, రామ్ రెడ్డి, సొట్టయ్య, కౌతాళం మండల నాయకులు దర్గమూలా, వీరేష్, సతీష్ నాయుడు, గోవిందు పాల్గొన్నారు.

కోసిగిలో మాట్లాడుతున్న తిక్కా రెడ్డి

ఆదోనిలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఎమ్మిగనూరులో

సమన్వయంతో ముందుకెళ్లాలి...

- ఎంపిపి జూటూరు హేమలత, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలం అభివృద్ధి పథంలో నడవాలంటే మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపిపి జూటూరు హేమలత మారయ్య, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత అధ్యక్షతన ఎంపిడిఒ కొండయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గుమ్మనూరు నారాయణ, సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య హాజరయ్యారు. గత మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులు వివరించారు. మండల వైద్య శాఖాధికారి జమీల్ అహ్మద్ మాట్లాడుతూ... గతంలో 'జగనన్న సురక్ష' విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను నిర్వహిస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి టోకెన్లను కేటాయిస్తారని చెప్పారు. ఈనెల 30 నుంచి సచివాలయాల్లో 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలను నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం గుమ్మనూరు నారాయణ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. సచివాలయ అధికారులు సమయానికి విధులకు వచ్చేలా చూసుకోవాలన్నారు. ఇరిగేషన్, ఎపిఎస్ఆర్‌టిసి శాఖల నుంచి సంబంధిత అధికారులు ఎవరూ సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడంతో నరగడోన సర్పంచి మల్లమ్మ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంఇఒలు సావిత్రమ్మ, బాలనాయుడు, ఎఒ జయలక్ష్మి, ఎపిఎం నాగార్జున, ఎపిఒ మాధవ శంకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, పంచాయతీరాజ్ ఎఇ చోళ రెడ్డి, హౌసింగ్ ఇన్‌ఛార్జీ ఎఇ భవ్య, వెటర్నరీ డాక్టర్ ప్రసన్న బాయి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుమ్మనూరు నారాయణ

కలుషిత ఆహారం తిని...

- 15 మంది విద్యార్థినులకు అస్వస్థత

ప్రజాశక్తి - దేవనకొండ

చికిత్స అందిస్తున్న వైద్యాధికారి

దేవనకొండ కస్తూరిబా బాలికల విద్యాలయంలో శనివారం 15 మంది బాలికలు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ సునీత, సిబ్బంది స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. వాంతులు, విరోచనాలకు గురైన బాలికలకు వైద్యాధికారి కల్యాణ్ చికిత్సలు అందించారు. ఈ విషయంపై వైద్యాధికారి మాట్లాడుతూ... కలుషిత ఆహారం, కలుషిత నీటి వల్ల బాలికలు అస్వస్థకు గురైనట్లు తెలిపారు. అస్వస్థకు గురైన విషయం తెలిసిన వెంటనే సర్వశిక్ష అభియాన్ అధికారులు వేణుగోపాల్, సునీత, స్థానిక ఎంఇఒ తిమ్మారెడ్డి కస్తూరిబా పాఠశాలను సందర్శించి అస్వస్థకు గురైన బాలికల ఆరోగ్యంపై ఆరా తీశారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI
O.S No 3 OF 2021

BETWEEN:
1. K.Ravikumar
2. S.Ramesh … Plaintiff

A N D

K.Vijayachakraphani Reddy … Defendants

SUMMONS

To
K.Vijayachakraphani Reddy S/o K.Somasekhar Reddy, aged about 55 years, Hindu, Business, Resident of Kadimetla Village, Yemmiganur Mandal, Kurnool District, A.P.

Whereas the above named plaintiffs have got a suit filed for Specific Performance of agreement of sale against you the defendant herein.

The matter stands posted to **06.10.2023** as such your are hereby summoned to appear before the Court of **II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI** on the said day either in person or through pleader to answer all material questions relating to the above suit and in the event of your failure to appear on **06.10.2023 at 10:15 A.M** you will be Set Ex-Parte and further you are hereby directed to file written statement within 30 days of service of this summons in your defense and to produce on the said day all the documents in your possession before the Honourable Court or power upon which you base your defense or rely upon.

Alhaj A Mansoor Ahmed
Advocate for the Plaintiff

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియ జేయడమేమనగా, మా క్లైంట్లు బుడ్డ అల్లప్ప గారి హుసేనప్ప గారి కుమారుడు బుడ్డ అల్లప్ప గారి పెద్ద బసన్న ఇతని కుటుంబ సభ్యులైన సీతమ్మ మరియు బంగారయ్య గణేకల్లు గ్రామము, ఆదోని మండలం ఏమనగా సర్వే నంబరు 163 పైకి విస్తీర్ణం 1-50 సెంట్లు గణేకల్లు గ్రామపంచాయతీ భూమికి సంబంధించిన హక్కుదారులు బుడ్డ అల్లప్ప గారి పెద్ద బసన్న మరియు ఇతని కుటుంబ సభ్యులు పూర్తి హక్కులు కలిగి ఉన్నారు. సదరు భూమికి సంబంధించి నా క్లైంట్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించి గౌరవనీయులైన ఆదోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును ఆశ్రయించి విభాగాల దావా నెంబర్ 500 కలదు. ఈ కేసులో ప్రతివాదులైన గణేకల్లు గ్రామానికి చెందిన బుడ్డ అల్లప్ప గారి సిద్ధప్ప గారి భార్య బుడ్డ అల్లప్ప గారి లక్ష్మి ఈమే కుమారుడు బుడ్డ అల్లప్ప గారి నాగేష్ మరియు వారి కుటుంబ సభ్యుల పైన విభాగాల దావా నమోదు చేయడం జరిగినది. సదరు కేసు విచారణ దశలో ఉంది. కావున పై కనపరిచిన సర్వే నంబరు భూమిని ఈ కేసులో ప్రతివాదులు బుడ్డ అల్లప్ప గారి సిద్ధప్ప గారి భార్య బుడ్డ అల్లప్ప గారి లక్ష్మి మరియు ఈమె కుటుంబ సభ్యులు తరఫున భూమిని క్రయవిక్రయాలు జరపరాదు. కొనుగోలు చేయరాదు. ఎవరైనా క్రయవి క్రయాలు జరిపినచో చెల్లనేరవు.

వాది తరఫున
డి.చంద్రయ్య, న్యాయవాది, ఆదోని.
సెల్.9908066207.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI
O.S No 3 OF 2020

BETWEEN:
1. K.R.Raja Venugopal Reddy and others … Plaintiff

A N D

1. Sri Sreenivasa Estate, Yemimiganur, Regd, Firm with its No.2456/1984, Yemminganur, rep. by its Managing partners
2. K.R.Raghavendra Reddy and others … Defendants

SUMMONS

To
1. M/s. Sri Sreenivasa Estate, Yemmiganur, Regd. Firm, Regd. No. 2456/1984, Yemmiganur, rep. by its Managing Partner.
2. K.R. Raghavendra Reddy S/o. K.R. Hanumantha Reddy, aged about 63 years, Hindu, resident of H.No. 1-1300, H.B.S. Colony, Yemmiganur Town, Kurnool District, A.P.
3. G. Nagaiah Chowdary S/o. G.P. Basavaiah Chowdary, aged about 62 years, , resident of H.No. 1-1300, H.B.S. Colony, Yemmiganur Town, Kurnool District, A.P.
4. M. Sudhakar S/o. M. Veeranjaneyulu, aged 40 years, Hindu, R/o. S.K.D. Colony, Road No.1, Adoni Town, Kurnool District, A.P.
5. U.K. Ramakrishnaiah S/o. U.K. Narasaiah, aged about 51 years, Hindu, Proprietor, Kanakadurga Jewellers, Near Sri Rama Swamy Temple, Shroff Bazar, Yemmiganur town, Kurnool District.
D2 to D5 are Managing Partners at present Sri Sreenivasa Estates (Regd.), Weavers Colony, Yemmiganur Town, Kurnool District, A.P.
6. K.R. Mokshavathi W/o. Late K.R. Gowda Reddy, aged about 70 years, House Wife, R/o. H.No. 1/1379/1, HBS Colony, Yemmiganur, Kurnool District, A.P.
7. G. Vishalakshmi W/o. G. Vijayabhaskar Reddy, aged 53 years, House Wife, R/o. Panduranga Layout, Banneragatta Road, Bengaluru, Karnataka State, now residing at H.No. 1/1379/1, HBS Colony, Yemmiganur, Kurnool District, A.P.

Whereas the above named plaintiffs have got a suit filed against defendants No 1 to 7 of you.

The matter stands posted to 20.09.2023 as such your are hereby summoned to appear before the Court of II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI on the said day either in person or through pleader to answer all material questions relating to the above suit and in the event of your failure to appear on 20.09.2023 at 10:15 A.M you will be Set Ex-Parte and further you are hereby directed to file written statement within 30 days of service of this summons in your defense and to produce on the said day all the documents in your possession before the Honourable Court or power upon which you base your defense or rely upon.

Alhaj A Mansoor Ahmed
Advocate for the Plaintiff

కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

ప్రజాశక్తి - చాగలమర్రి

పార్టీ కోసం కష్ట పడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు లభిస్తుందని నూతనంగా ఎంపికైన నంద్యాల జిల్లా జగనన్న గృహ సారధుల, సచివాలయాల కన్వీనర్ల సమన్వయకర్త బాబులాల్ తెలిపారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన జిల్లా గృహ, సచివాలయ సారధుల సమన్వయకర్త, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్‌ను వైసిపి నాయకులు, కార్యకర్తలు, గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సిఎం గుర్తింపు ఇస్తారన్నారు. గృహ సారథులు, సచివాలయ, మండల కన్వీనర్ల సమన్వ యంతో పని చేసి జిల్లాలోని పార్లమెంటు స్థానం తో పాటు, ఏడు అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించేలా కృషి చేస్తానన్నారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర జలవనరుల ప్రభుత్వ సలహాదారులు ప్రభాకర్ రెడ్డికి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజెంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ సోహెల్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జాబీర్, వార్డ్ సభ్యులు షరీఫ్, కొత్తపల్లె అబ్దుల్లా, వైసిపి నాయకులు ఖాదర్ బాషా, ఇబ్రహీం, జల్సాగౌస్ పాల్గొన్నారు.

నీళ్లు నింపకముందే చెరువులను ఎలా ప్రారంభిస్తారు..?

- సిఎం పర్యటనను అడ్డుకుంటాం : సిపిఐ

ప్రజాశక్తి - బేతంచర్ల

నీళ్లు నింపకముందే చెరువులను ఎలా ప్రారంభిస్తారని, సిఎం పర్యటనను అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, మండల కార్యదర్శి భార్గవ్‌లు అన్నారు. శనివారం బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సహాయ కార్యదర్శి తిరుమలేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్, పత్తి కొండ నియోజకవర్గాల్లోని 68 చెరువులకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా నీరు నింపి రైతుల కష్టాలు తీరుస్తామని వైసిపి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు పూర్తయిన కూడా నీరు నింపిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గంలోని చెరువులను తూతూ మంత్రంగా పనులు చేశారన్నారు. చెరువుల అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేయకుండానే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నియోజకవర్గంలో చెరువుల ప్రారంభోత్సవానికి వస్తుండడం విచారకరమన్నారు. నియోజక వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం చెరువులకు నీళ్లు నింపి రైతులను ఆదుకోవాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి డోన్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి దస్తగిరి, నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

రూ 3.50 కోట్లతో విద్యుత్ ఆధునీకరణ పనులు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం తో పాటు ఆలమూరు విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో రూ 3.50 కోట్ల నిధులతో విద్యుత్ ఆధునీకరణ పనులు చేపట్టినట్లు ఏడీఈ రవికాంత చౌదరి, ఏఈ రాఘవేంద్రారెడ్డి లు తెలిపారు. శనివారం వారు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. పగటిపూట రైతులకు వ్యవసాయానికి నిరంతరం 9 గంటలపాటు ఉదయం 6 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా చేసేందుకు అదనపు విద్యుత్ 8 ఎంవిఏ, పవర్ ట్రాన్స్ ఫార్మర్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరో వారం రోజుల్లో పనులు పూర్తి చేసి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. చిత్రేనిపల్లె, హరినగరం, ఎల్లా వత్తుల, చిన్న కంబలూరు, విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో కూడా త్వరలోనే 8, ఎం వి ఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పనుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని పాలసాగరం సమీపంలో ఉన్న జడ్పీహెచ్ బాలుర పాఠశాలలో ఆవోపా సేవా నిధి కింద విద్యార్థులకు 150 స్టీల్ ప్లేట్లను శనివారం పంపిణీ చేశారు. అందులో రూ. 12 వేలు విలువ చేసే 50 ప్లేట్లను సాయికుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆవోపా ప్రారంభ అధ్యక్షులు డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తామన్నారు. పాఠశాల హెచ్ఎం మురళీధర్ ఆవోపా వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి వినోద్ కుమార్, కన్వీనర్ ప్రభాకర్ రావు, కార్యదర్శి గోవిందరాజులు, ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కోశాధికారి సురేంద్ర, వైకుంఠధామం చైర్మన్ జనార్ధన్, సహాయ కార్యదర్శి వెంకటేష్ , శ్రీనివాస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలలో కమీరూన్ 2కె23

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల నందు శనివారం నాడు కమీరూన్–2కె23 నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల చేత నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కెవివి సుబ్బయ్య, ఎస్టేట్ మ్యానేజర్ జి. ప్రగతి రెడ్డి , ముఖ్య అతిథిగా హాజరైన ఎ.యస్.పి వెంకట రాముడు, ఉపాధ్యాయుని – ఉపాద్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫెస్ట్ కన్వీనర్ నాజియ బాను మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నాలుగు పోటీలు నిర్వహిస్తున్నారని అవి, ప్రెజాంటం – పి.పి.టి ప్రెజెంటేషన్, క్విజ్, ఎన్కోడ్ – డీకోడ్ మరియు సాంస్కృతిక నత్యాలు ఉన్నాయని తెలిపారు. ఎస్టేట్ మ్యానేజర్ జి. ప్రగతి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు అరుదుగా వస్తాయని కనుక ప్రతి ఒక్క విద్యార్థి – విద్యార్థినులు పాల్గొనలని తెలిపారు. పోటీలో గెలుపు – ఓటమి ఉంటాయని వాటిని పట్టించికోకుండా పోటీలో పాల్గొనలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కె.వి.వి సుబ్బయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బి.సి.ఎ విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలను ముందు ముందు ఇంకా నిర్వహించాలని తెలిపారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన బిసిఎ విద్యార్థులను, కన్వీనర్లను మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట రాముడుకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించాలంటే రిస్క్ తో కూడిన పని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి పాల్గొనాలని తెలిపారు.

పోషకాహారం తీసుకోవాలి

- ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి

ప్రజాశక్తి - నంద్యాల : కౌమార బాలికలు రక్తహీనతను అధిగమించేందుకు పోషకాహారాన్ని తీసుకోవాలని ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి తెలిపారు. ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్, మహిళా వైద్య విభాగం, లయన్స్ క్లబ్‌ల సంయుక్త నిర్వహణలో శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో కౌమార బాలికలలో రక్తహీనత పోషకాహార విలువలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 400 మందికి రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత స్థాయిని గుర్తించారు. మహిళా వైద్యులు బాలికలకు రక్తహీనత రావడానికి కారణాలు, ఉత్పన్నమయ్యే సమస్యలు, నివారణ మార్గాల వివరించారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, పాఠశాల హెచ్ఎం పద్మావతి, ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ అరుణకుమారి, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గోమయ గణేష్ విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని విశ్వరూప కాలనీలోని వేద ఫిజియో ఆసుపత్రి ఆవరణలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నరేంద్ర దేవ్, మైత్రేయిల ఆధ్వర్యంలో గోమయంతో తయారుచేసిన గణేష్ విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత రెవెన్యూ అధికారి వెంకట్రావు, పట్టణ పురోహితులు జగన్మోహన్ శర్మ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, లెక్చరర్ గోపాలరావు, సీనియర్ జర్నలిస్టు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ముకుందాపురం గ్రామంలోని రామాలయంలో గత నాలుగు రోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ముగింపు సందర్భంగా గోపూజ, కుంకు మార్చన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్, తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, సర్పంచి గుండా వరలక్ష్మి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, బత్తుల సుబ్బరాయుడు, పి.నరసింహుడు, రంగనాయకులు, నేమలయ్య, కృష్ణ, గుండన్న, శేఖర్, పద్మావతి, నరసమ్మ, లక్ష్మీదేవి, రమణమ్మ మహేశ్వరి భక్తులు పాల్గొన్నారు.

నాలుగవ రోజు ఎంఆర్‌పిఎస్ దీక్షల్లు

ప్రజాశక్తి - నందికొట్కూరు : ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి నాలుగు రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు సగ్గేలా విజ్జి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టుకుంటే రాజకీయ పార్టీలకు మాదిగల సత్తా చూపిస్తామని అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి డాన్. శీను మాదిగ, మిర్జాపురం మండల్ నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీ, మోడల్, గురుకుల పాఠశాలను మంజూరు చేయాలి

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్యాపిలి మండలంలో డిగ్రీ కాలేజ్, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలను సిఎం మంజూరు చేయాలని మహాజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం శివన్న అన్నారు. స్థానిక శనివారం ప్రభుత్వ కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాపిలి మండల గ్రామాలు మండలానికి దూర ప్రాంతంలో ఉన్నందున ఇంటర్ చదువు కోవాలంటే పదుల సంఖ్యలో కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ పాషా రాజేష్ యశ్వంత్ రాము చిన్న తదితరులు పాల్గొన్నారు.

యాగంటిలో టెంకాయల వేలం పాట

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో దేటదాయ ఇన్స్పెక్టర్ శశికుమార్, ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో టెంకాయల వేలం పాటలు శనివారం నిర్వహించారు. వేలం పాటలో పాతపాడుకు చెందిన కుమ్మరి యాగంటి రూ.16.10 లక్షలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ వేలంపాట ద్వారా దేవస్థానంకు గత సంవత్సరం కంటే రూ.60 వేలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రసాదు, విజయ్, రమేష్ ,కుమార్ ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ, లోకనాథ శర్మలు పాల్గొన్నారు.

బసి రెడ్డిలో వీడ్కోలు సభ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

స్థానిక నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి మెమోరీయల్ డిగ్రీ కళాశాల నందు శనివారం నాడు బిజెడ్‌సి విద్యార్థుల ఆధ్వర్యంలో వీడ్కోలు సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి. ఎన్ సత్యనారాయణ, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, డైరెక్టర్ సరళ దేవి ప్రిన్సిపల్ జాన్ ఎలీషా బాబు మాట్లాడారు. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో కేశవరెడ్డి ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

"సౌత్ ఏషియన్ కరాటే ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో "సౌత్ ఇండియన్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్" పోటీలు గత వారాల క్రితం "కేరళ జిమ్మీ జార్జ్ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. అందులో నగరంలోని వెంకటరమణ కాలనీ కేశవరెడ్డి విద్యార్థులు అండర్ 17 విభాగంలో సుగంధిని రెడ్డి (పదవ తరగతి), అందరికీ 14 విభాగంలో హవీష్ , రిషికేష్ (ఏడవ తరగతి) లు అనన్యమైన ప్రతిభను చాటి వచ్చేనెల ఢిల్లీలో జరగబోయే ఆల్ ఇండియా కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.కేశవరెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. అందులో భాగంగానే తమ పాఠశాల విద్యార్థులకు క్రీడలలో ఆసక్తి కలిగిస్తూ, వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న సుగంధిని రెడ్డి, హవీష్ , రిషికేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. వచ్చే నెల ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో కూడా విజయం సాధించాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

బాబుది స్కిల్ డెవలప్‌మెంట్-జగన్‌ది కిల్ డెవలప్‌మెంట్

టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి అంటూ చంద్రబాబు నాయుడు పై నేరారోపణ చేయించి అక్రమంగా జైల్లో పెట్టారని తెలుగుదేశంపార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు బి టి నాయుడు అన్నారు. శనివారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిల్ డెవలప్‌మెంటులో పేరు గడించిన జగన్‌మోహన్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ అంటే అర్థం తెలుసా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఎంతో మంది యువతకు శిక్షణనిప్పించి ఉద్యోగావకాశాల కల్పనకు నాంది పలికి యవత జీవితాలలో కాంతలు నింపిన నారా చంద్రబాబునాయుడు ఒక విజన్ కలిగిన నాయకులని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తప్పులను ప్రశ్నించిన వారిని, ప్రతిపక్షానికి చెందిన వారిపై దాడులు చేయించడం, కేసులు పెట్టించి జైలుకు పంపడాన్ని విజన్ గా పెట్టుకున్నారనీ పేర్కొన్నారు. 10 శాతం ప్రాజెక్టు విలువను (రూ.330 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించి ఆడబ్బుతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి 75 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. ఇది చంద్రబాబు చేసిన నేరమా అని ప్రశ్నించారు. ఇందులో అక్రమాలు జరిగాయంటు 2021లో జగన్ ప్రభుత్వం 28 మందిని అరెస్టుచేసి 15 రోజుల నుండి 45 రోజుల వరకు జైళ్లలో ఉంచి చంద్రబాబు నేరం చేశారనీ మీరు రాసి ఇస్తే మీకు ఏమి కావలసినా ఇస్తామని లేకుంటే జైల్లలోనే మగ్గవలసి వస్తుందనీ అరెస్టు అయిన వారిని బెదిరించారని అన్నారు. వారందరిపై ఏ ఆధారాలు లేవనీ బెయిల్ మంజూరు చేయడం, నిధులను స్తంబింపజేసిన ఉత్తర్వులను కోర్టు కొట్టి వేయడం జరిగిందని అన్నారు. గతంలో జి.ఒ నెం. 8కి సంభందించిన నోట్ ఫైల్ పోయిందన్నారు. ఇప్పుడు జి.ఒ. నెం. 4 నోట్ ఫైల్ పోయిందంటున్నారన్నారు. ఇప్పుడు జి.ఓ.లు అందుబాటులో ఉన్నాయి వాటికి సంభందించిన అధికారులు అందరూ అందుబాటులో ఉన్నారన్నారు. మరి నోట్‌ఫైల్ పోయాయని చెప్పడం ప్రభుత్వం బుకాయింపుకాక మరేమిటని ప్రశ్నిస్తున్నానని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వమే వాటిని దాచేసి చంద్రబాబుపై పనికి రాని ఆరోపణలు చేస్తూ అరెస్టులకు పూనుకుందన్నారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేని ఐటి ఉద్యోగులు హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడలలో రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకి మద్దతుగా నిలిచారంటే అది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కుంభకోణం జరిగి ఉంటే అధారాలు ఉంటాయి బయట పెట్టండన్నారు.

జరగని కుంభకోణానికి ఆధారాలు ఎలా వస్తాయని, మీరెన్ని కుయుక్తులు చేసినా చంద్రబాబుకు ఎలాంటి సంభందం లేని ఈ కేసును అంటగట్టి ఇప్పటికి పెద్ద తప్పు చేసిన సిఐడి వారు కూడా ప్రతిఫలం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. 42 సెంటర్లు పెట్టింది విజయం, 2,13 లక్షల మందికి శిక్షణ ఇచ్చింది నిజం, శిక్షణ పొందిన వారిలో 75 వేల మంది యువకులకు ఉద్యోగాలు వచ్చింది నిజం. సైకో జగన్ చేస్తున్న ఈ అక్రమ అరెస్టులు తప్పని, చంద్రబాబు ఏ తప్పు చేయలేదన్నది నిజమని ప్రజలు గ్రహించాలి అన్నారు.

17వ రోజు ఎస్ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్ఐ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపిఎస్‌పి 2 వ బెటాలియన్ లో 17 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ దేహాదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, కర్నూలు జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్, సెబ్ అడిషనల్ ఎస్పి కృష్ణ కాంత్ పటేల్ పర్యవేక్షిస్తున్నారు. 800 మంది అభ్యర్థులకు ఇప్పటివరకు 810 మంది అభ్యర్థులు హజరయ్యారు. వారికి సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్టులు నిర్వహించారు. వారందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్‌గా తెర్నేకల్లు సురేందర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వైసిపి గృహసారథులు సచివాలయ కన్వీనర్ల(జెసిఎస్) కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ గా కొత్త కాపు సురేందర్ రెడ్డి (తెర్నేకల్లు సురేందర్ రెడ్డి)ని నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులను విడుదలయ్యాయి. ఈ మేరకు ఆయన తన నియామకాన్ని ధృవీకరిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆయన గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నేపథ్యంలో ఉన్న అనుభవాన్ని మరోసారి వినియోగించుకునేందుకు పార్టీ ఈ అవకాశాన్ని ఆయనకు కల్పించినట్లు సమాచారం. ఈ సందర్భంగా తనకు ఇచ్చిన బాధ్యతలను 2024 ఎన్నికల లో పార్టీ గెలుపు కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవం చేయండి

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

క్రిష్ణగిరిలో మాట్లాడుతున్న ఎమెల్యే శ్రీదేవి

క్రిష్ణగిరి మండలం ఆలంకొండ గ్రామ పంప్‌హౌస్ నుండి 68 చెరువులకు నీరుమళింలంచే ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి వచ్చే ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు విజయవంతం చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.శనివారం క్రిష్ణగిరి సహకార సొసైటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 19న ముఖ్యమంత్రి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నుండి 68 చెరువులకు నీరు మళ్లించే ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి వస్తున్నారని తెలిపారు. క్రిష్ణగిరి, వెల్దుర్తి, తుగ్గిలి, పత్తికొండ మండలాల్లో ఉన్న చెరువులన్నింటికీ జలకల రాబోతుందన్నారు. పశ్చిమ ప్రాంత రైతుల కల నెరవేరబోతుందన్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు , తాగునీరు వసతి అందుతుందని పాదయాత్రలో ఇచ్చిన హామీని రవేర్చనున్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి మండల ఎంపిపి కటికె రామిరెడ్డి, బి వెంకట రాముడు ,సహకార సొసైటీ చైర్మన్ బ్రహ్మానంద రెడ్డి, కటారి కొండ మాధవరావు, మండల కన్వీనర్ ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి, గుడంపాడు శ్రీనాథ్ రెడ్డి, సిహెచ్.ఎర్రగుడి భీమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శి వికలాంగుల సమాఖ్యకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి- వెల్దుర్తి

మార్గదర్శి మండల వికలాంగుల సమాఖ్యకు స్థలం కేటాయించాలని మార్గదర్శి సమాఖ్య అధ్యక్షులు రామగిడ్డయ్య, సెక్రటరీ శ్రీరాములు, సెక్రెడ్ కోఆర్డినేటర్ శివశంకర్ తహశీల్దార్ శివరాముడుకు వినతిపత్రం సమర్పించారు. వెల్దుర్తి మండలం మార్గదర్శి మండల వికలాంగుల సమాఖ్య మండలంలో 41 గ్రామాల్లో 42 వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేశామని, ఈ సంఘాలలో 514 మంది సభ్యులు కొనసాగుతున్నారన్నారు. వారందరికీ సెక్రెడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వివిధ రకాల పరికరాలు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రతినెల మండల స్థాయి వికలాంగుల సమాఖ్య సమావేశాలు నిర్వహిస్తారన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం సమాఖ్య సమావేశాలు నిర్వహించుకోవడానికి వికలాంగులకు ఎలాంటి స్థలం , కార్యాలయం లేదన్నానరు. అందుకోసమని సమాఖ్య వారు మార్గదర్శి సమాఖ్య పేరుమీద స్థలం కేటాయించాలని తహసీల్దార్ శివరాముడును కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆర్డిడబ్ల్యు రాజు, మార్గదర్శి సభ్యులు హనుమన్న, వెంకటేశ్వర్లు, సుధాకర్, రత్నమయ్య, అడవిరాముడు, సూరమ్మ, మద్దమ్మ, చిరంజీవి పాల్గొన్నారు.

రైతుల రుణాలను మాఫీ చేయాలి : ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కరువు చాయలు ఏర్పడ్డాయని ప్రభుత్వం స్పందించి రైతు రుణాలను మాఫీ చేయాలని ఎపి రైతు సంఘం డిమాండ్ చేసింది. శనివారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, నన్నూరు గ్రామ రైతు భరోసా కేంద్రం , ఓర్వకల్లు రైతు భరోసా కేంద్రం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్.మధుసూదన్ మాట్లాడుతూ జూన్, జులై నెలల్లో చెదురు ముదురు వర్షాలు పడటంతో రైతులు పత్తి, కంది, మొక్కజొన్న, ఆముదం, ఉల్లి వివిధ రకాల పంటలను సాగు చేశారన్నారు. వర్షాభావంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సెప్టెంబర్‌లో కొద్దిపాటి వర్షం పడినా పంటలు ఎదుగుదల లేక వేసిన మొక్కలు వేసినట్లు కొన్ని ఎండిపోగా దున్నేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.40 నుండి రూ 50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు విత్తనాలు ఎరువులు ఉచితంగా ఇవ్వాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటికాపర్ల సంఘం నాయకులు కృష్ణుడు, రోజన్న, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులే మేలు

వైసిపి వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్

ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని వైసిపి వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని ఆయన ఆధ్వర్యంలో కర్నూల్ కార్పొరేషన్ 40వ వార్డు మెంబర్ విక్రమ్ సింహరెడ్డి సహకారంతో సాయిబాబా మందిరంలో 100 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా కరోనా మహమ్మారి వలన చాలామంది ప్రజలను కోల్పోయామని, మరీ ముఖ్యంగా ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో కెమికల్స్‌తో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణానికి మరింతగా నష్టం కలిగించి ప్రపంచ మానవాళిని అనారోగ్యానికి గురి చేయకూడదన్నారు. ప్రతి సంవత్సరం తన వంతుగా కొన్ని వందల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నానని తెలిపారు. మైపర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సురేష్, అధ్యాపకులు వేణు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్

ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

138 మంది అభిమానుల రక్తదానం

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

భారత ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ జన్మదినాన్ని పురష్కరించుకుని కర్నూలు నగరంలోని గోశాలలో వీర సావర్కర్ వాలింటరి ఆర్గనైజేషన్ సొసైటీ , బిజెపి రాష్ట్ర నాయకులు కగ్గోలు హరీష్ బాబు ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని బిజెపి జాతీయ కార్యదర్శి వై. సత్య కుమార్ వర్చ్యువల్ గా మెగా రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చి రక్త దాతలతో మాట్లాడారన్నారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 138 మంది యువకులు , సత్య కుమార్ , హరీష్ బాబు అభిమానులు, రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. గిరిరాజ వర్మ, గోపాలయ్య, హేమలత రెడ్డి , కుర్ని వెంకటేష్, దరేశ్ గౌడ్, ప్రవీణ్,గోశాల అధికారి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

వరి సాగుపై ముందడుగు

- రుద్రవరం మండలంలో విస్తారంగా సాగు
- తెలుగు గంగ నీటిపై రైతుల ఆశలు

ప్రజాశక్తి - రుద్రవరం

ఖరీఫ్ కరిగిపోయింది.. రబీ ఆసన్నమైంది... ఇంతవరకు వాగులు, వంకలు పొంగి ప్రవహించేలా ఒక్క వర్షం కూడా కురవలేదు. అయినా తెలుగు గంగ నీటిపై ఆశలతో రుద్రవరం మండలంలో వరి సాగుపై రైతులు ముందడుగు వేస్తున్నారు. మండలంలో ఖరీఫ్‌లో అరకొరగా కురిసిన వర్షానికి రైతులు మొక్కజొన్న 6 వేల ఎకరాలు, మినుము 1500 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. అయితే వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఖరీఫ్ ఆరుతడి పంటలు ఎండుముఖం పట్టాయి. ఎకరానికి దాదాపు రూ.20 వేల దాకా పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే వర్షాలు కురవక కీలక దశలో ఉన్న పంట దెబ్బతిని నష్టాలు తప్పవన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. రైతుల సమస్యలను తెలుసుకున్న ప్రభుత్వం వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్ నుంచి తెలుగు గంగ ప్రధాన కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. పది రోజుల తర్వాత నీరు అందుబాటులోకి రావడంతో పంట కాలువలు, ఆయిల్ ఇంజన్లు, ట్రాక్టర్ల ద్వారా వాడుముఖం పట్టిన పంటలకు రైతులు నీరు పారించుకున్నారు. మొన్నటి వరకు వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి బోరుబావుల నుంచి నీరు అంతంతమాత్రంగానే పారేది. తెలుగు గంగ నీరు రావడంతో భూగర్భ జలాలు పెరిగి తిరిగి బోరుబావులకు నీరు సమృద్ధిగా అందుతుంది. 15 రోజుల విరామం తర్వాత అధికారులు తెలుగు గంగ కాలువ ద్వారా నీరు విడుదల చేశారు. ఆ నీరు కొద్ది కొద్దిగా చెరువుల్లోకి చేరుతోంది. అంతే ఒక్కసారిగా ఆయుకట్టు రైతులు ఆశలు చిగురించాయి. బీడుగా ఉన్న పొలాలను ట్రాక్టర్ల ద్వారా బురద సేద్యాలు చేస్తూ పొలాలను నాట్లకు సిద్ధం చేస్తున్నారు. ఎకరానికి దాదాపు రూ.20 వేల దాకా పెట్టుబడులు పెట్టి వరి సాగు చేస్తున్నారు. అయితే రైతులు ఎంతో ఆశతో సాగు చేస్తున్న వరి పంటకు సాగునీరు అందుతుందో లేదోనని సందిగ్ధంలో రైతులు ఉన్నారు. అధికారులు మాత్రం రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసి జలాశయాలకు నీరు వస్తే కాలువలకు నీరు విడుదల చేస్తామని చెబుతున్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని ప్రకటిస్తున్నారు.

పొలంలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

చెరువుల కింద వరి సాగుకు బురద సేద్యం చేస్తున్న రైతులు

కోటి ఆశలతో వరి పంట సాగు చేస్తున్న

ఈ ఏడాది వర్షాలు కురవలేదు. వరి పంటకు మంచి గిట్టుబాటు ధర పలుకుతాది. అందుకే ఎంత కష్టమైనా వరి పంట సాగు చేస్తున్నా. అరకొరగా వస్తున్న నీళ్లతో పంటలు పండుతాయని ఆశగా ఉంది. తెలుగంగ కాలువ ద్వారా వారబందీ పద్ధతిలో నీరు విడుదల చేయాలి.

- రైతు ఆనందరాజ్, రెడ్డిపల్లె గ్రామం.

డిసెంబర్ చివరి దాకా సాగునీరు వదలాలి

తెలుగు గంగ కాలువ ద్వారా చెరువులకు డిసెంబర్ చివరి దాకా నీరు వదలాలి. సాగు చేసుకున్న పంటలకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టాం. నీరు వదలక పోతే పంటలు నష్టపోతాం. అధికారులు విడతల వారీగా నీరు విడుదల చేసి ఆదుకోవాలి.

- రైతు సుబ్బరాయుడు, ఎర్రగుడిదిన్నె.

- ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల జోక్యాన్ని నివారించాలి
- రూ. 700 కోట్లు కొల్లగొట్టాయి
- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేసి రైతులను ఆదుకోవాలని, ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రమేయాన్ని నివారించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నంద్యాలలోని నూనెపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జీవో 660ని రద్దు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పంటల బీమా ఇన్సూరెన్స్‌లో ప్రయివేట్ కంపెనీలు చొరబడి రైతులకు నష్టం చేసే అవకాశం ఉందన్నారు. 2020-21, 2021-22లో రాష్ట్ర ప్రభుత్వమే నష్టపోయిన ప్రతి పంటకు పంటల బీమాను అమలు చేసిందని, నష్టపోయిన ప్రతి పంటకు మెరుగైన నష్టపరిహారం వచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1800 కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలకు కడితే రైతులకు కేవలం చెల్లించింది రూ. 1100 కోట్లు మాత్రమే నని, ఇంకా దాదాపు రూ.700 కోట్లను కంపెనీలు కొల్లగొట్టాయని విమర్శించారు. వాస్తవంగా గత సంవత్సరం కూడా రూ. 3 వేల కోట్లు పరిహారం రావాల్సి ఉండగా కేవలం రూ.1100 కోట్లు మాత్రమే రైతులకు బీమా కింద చెల్లించారన్నారు. బీమాలో అక్రమాలు జరగకుండా పూర్తి స్థాయిలో రైతులకు అందాలంటే ప్రయివేట్ కంపెనీల ప్రమేయం కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమాలో చేరితేనే కేంద్రం వాటా 50 శాతం ఇస్తానని ఒత్తిడి చేసిందని, కేంద్రం ఇచ్చే 50 శాతానికి ఆశ పడి రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి రైతుల భవిష్యత్‌ను ఇన్సూరెన్స్ కంపెనీల చేతుల్లో పెట్టి, బాధ్యత నుండి తప్పుకుంటుందని విమర్శించారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే జగన్ ప్రభుత్వానికి ఇది ఏరకంగా తగునని ప్రశ్నించారు. రైతుకు ప్రతి ఎకరాకు ఏ పంట నష్టపోయిందో ఆ పంటకు స్కేల్ ఆఫ్ పంటలకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు నాగరాణి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు టి.రామచంద్రుడు, సురేష్, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, వెంకటేశ్వర రావు, నాయకులు ప్రసాద్, వ్యకాసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్టుపై నిరసనలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు నంద్యాలలో ఆయన బస చేస్తున్న బస్సు దగ్గరకు వచ్చి అరెస్టు చేశారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర బంద్‌కు టిడిపి పిలుపునిచ్చిన తరుణంలో పోలీసులు నాయకులపై నిర్బంధం ప్రదర్శించారు. మరో వైపు నంద్యాల జిల్లా వ్యాప్తంగా టిడిపి బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పాఠశాలలకు సెలవు ప్రకటించారు. కొన్ని దుకాణాలు స్వచ్ఛందంగా మూసి వేశారు. తెరచి ఉంచిన వాటిని టిడిపి నాయకులు మూసి వేయించారు. బస్సులు మాత్రం యధావిధిగా తిరిగాయి. రిలే నిరాహారదీక్షలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి.

ప్రాజెక్టులకు ఆగిన వరద...

జిల్లాలోని ప్రాజెక్టులకు వరద నీటి ప్రవాహం ఆగింది. ఎగువన వర్షాలు కురవకపోవడంతో శ్రీశైలం జలాశయానికి ఎగువ నుండి చుక్క నీరు కూడా రావడం లేదు. ఎగువన వర్షాలు కురవకపోవడంతో తుంగభద్ర జలాశయానికి అతి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతోంది. క్రమంగా ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గుతోంది.

అవీ..ఇవీ..అన్నీ...

జిల్లా వ్యాప్తంగా పలు రంగాల కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంజినీర్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులు అర్పించారు.

ఇద్దరు కౌలు రైతుల ఆత్మహత్య

ప్రజాశక్తి - చాగలమర్రి

నంద్యాల జిల్లాలోని చాగలమర్రి, కొత్తపల్లి మండలాల్లో ఇద్దరు కౌలు రైతులు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. చాగలమర్రి మండలం నేలంపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు దూదేకుల బాష(45) సొంత పొలం 2 ఎకరాలతో పాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని గత ఐదేళ్లుగా జనప, ఉల్లి, మిరప తదితర పంటలను సాగు చేస్తున్నాడు. దిగుబడులు సరిగా రాక అప్పులు అధికమవ్వడంతో సొంత పొలం రెండు ఎకరాలను అమ్మేశాడు. అయినా చేసేదేమి లేక పొలం కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నాడు. నష్టాలు రావడంతో దాదాపు రూ. 5 లక్షల వరకు అప్పులు మిగిలాయి. ఈ నెల 31న కూతురి పెళ్ళి ఉండటంతో డబ్బులు సమకూరక పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఇంట్లో ఈ నెల 15వ తేది రాత్రి క్రిమి సంహారక మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆళ్ళగడ్డ వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్స అనంతరం నంద్యాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లి మండలం నందికుంట గ్రామానికి చెందిన మైల సుధాకర్ (37) సొంత పొలం ఎకరా, మరో 3 ఎకరాల 40 సెంట్లు పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంటల సాగు కోసం సుమారు రూ.4 లక్షల వరకు అప్పులు చేశాడు. గత ఏడాది అధిక వర్షాలు, ఈ ఉఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిని నష్టం రావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో మధనపడుతూ ఈ నెల 14వ తేది గ్రామ శివారులో ఉన్న పొలాల్లో పురుగు మందు తాగాడు. అటుగా వెళ్తున్న కొంతమంది రైతులు, కూలీలు స్పృహ లేకుండా పడి ఉన్న సుధాకర్‌ను గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు హుటాహుటిన చేరుకొని ఆత్మకూరులోని ఓ వైద్యశాలకు తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అందించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యంకోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేశారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుడి భార్య మరియమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ హుస్సేన్ భాష కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చాగలమర్రి : మృతి చెందిన దూదేకుల బాష

కొత్తపల్లి : మృతి చెందిన మైల సుధాకర్

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

- కాపు అక్క చెల్లెమ్మలకు రు. 8.36 కోట్లు వారి ఖాతాల్లో జమ
- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం వైయస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా వరుసగా నాలుగో ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 3,57,844 మందికి రూ.536.77 కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నుండి బటన్ నొక్కి నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివద్ధి సలహాదారు హబీబుల్లా తదితరులు వీక్షించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నాల్గవ విడత వైయస్సార్ కాపు నేస్తం పథకం కింద 5573 అర్హత గల కాపు మహిళలకు రూ. 8.36 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆళ్లగడ్డలో 1327 మందికి రూ.1.99 కోట్లు, బనగానపల్లిలో 955 మందికి రూ.1.43 కోట్లు, డోన్‌లో 1075 మందికి రూ.1.61 కోట్లు, నందికొట్కూర్‌లో 295 మందికి రూ.0.44 కోట్లు, నంద్యాలలో 960 మందికి రూ.1.44 కోట్లు, పాణ్యంలో 287 మందికి రూ.0.43 కోట్లు, శ్రీశైలంలో 674 మందికి రూ.1.01 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బీసీ సంక్షేమ అధికారి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కాపు నేస్తం కింద చెక్కును అందజేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ తదితరులు

విద్యుత్ డిఇఇగా బాధ్యతలు స్వీకరిస్తున్న మద్దిలేటి

విద్యుత్ డిఇఇగా మద్దిలేటి బాధ్యతలు

ప్రజాశక్తి - బనగానపల్లె

ఏపీఎస్పీడీసీఎల్ బనగానపల్లె డిఇఇగా మద్దిలేటి శనివారం బాధ్యతలు చేపట్టారు. విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ కంబగిరి, విద్యుత్ ఏఈలు శ్రీనివాసులు, గజ్జెప్పలు నూతన డిఇఇకి అభినందనలు తెలిపి పూలమాలలతో సత్కరించారు. నంద్యాలలో సిటీ మీటర్స్ ఏఈగా పని చేస్తూ ప్రమోషన్‌పై బనగానపల్లెకు డిఈఈగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తామని, ఏదైనా సమస్య ఉంటే తనకు చరవాని ద్వారా వివరిస్తేత వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.

ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని డిస్ట్రిక్ మెడికల్ ఆఫీసర్ వి.కామేశ్వరరావు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ విశ్వనాథ్, హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలసిన వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి డాక్టర్ వెన్నపూస కేశవరెడ్డి, డాక్టర్ సుచిత్ర దంపతులు రూ.1 లక్ష విరాళంగా శనివారం అందజేశారు. ముందుగా వారు స్వామివార్లకు అభిషేకాలు, కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షులు సింగతల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్వి రంగనాయకులు, కోశాధికారి కానాల ఈడిగనరసింహులు, కమిటీ మెంబర్ సింగతల శ్రీనివాసరెడ్డి, నల్లగట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళంగా అందజేస్తున్న దాతలు

29న విజయవాడలో మహాధర్నా

- జయప్రదం చేయండి : కెవిపిఎస్, వ్యకాసం

ప్రజాశక్తి - నంద్యాల

దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. శనివారం నంద్యాలలోని సిపిఎం కార్యాలయంలోని నరసింహయ్య భవనంలో కెవిపిఎస్, వ్యకాసం ఆధ్వర్యంలో శనివారం దళితుల హక్కులు-సామాజిక న్యాయం' అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఆనంద్ బాబులు హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో దళిత, గిరిజనులకు, ఇతర వెనుకబడిన కులాల వారి సంక్షేమ కోసం ఏమీ చేయలేదన్నారు. మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తూ మతాల పేరుతో దాడులు చేస్తున్నారన్నారు. ఆధునిక కాలంలో కూడా కుల ప్రస్తావన తీసుకొచ్చి దేశం పురోగమించ కుండా తిరోగమనంవైపు తీసుకెళ్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేస్తూ దళిత, గిరిజనులకు ఉపాధి లేకుండా గతంలో ఇచ్చిన అసైన్మెంట్ భూములు కూడా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సబ్ ప్లాన్ చట్టాన్ని పూర్తిగా మూసివేశారన్నారు. దళిత మహిళలపై దాడులు, ఎస్సీ ఎస్టీ యాక్ట్ నీరు గార్చే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. భూ రీ సర్వే పేరుతో మిగులు భూములను ఉన్నవాళ్లకి కట్టబెట్టడానికి ప్రయత్నం చేయడం మానుకొని భూమి లేని ప్రతి దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలకు రెండు ఎకరాలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై నంద్యాల జిల్లాలో నాలుగు రోజులు పాటు జీపు చైతన్య యాత్రలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరావు, ఎం.సుధాకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగమ్మ, రామదాసు, నాయకులు ఈశ్వరయ్య, నరసింహ నాయక్ ,చెన్నయ్య, కర్ణ, రాములమ్మ, హైమావతి, కరిముల్లా, హుస్సేనమ్మ, ఏసేపు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు

రాజకీయాలకతీతంగా అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని అన్ని వార్డులలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 5వ వార్డులో రూ. 10 లక్షలతో రెండు సీసీ రోడ్లను, 13, 14 వార్డులలో రూ. 38 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, కాల్వ సరస్వతి, ఆళ్లగడ్డ విమలమ్మ, వార్డు ఇంచార్జీలు. కాల్వ నాగరాజు, సోమశేఖర్రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్

నంద్యాల పట్టణంలోని 14వ వార్డు శ్రీకృష్ణమందిరం సమీపంలో మూడు వార్డుల ప్రజలకు అందుబాటులో శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, వార్డు కౌన్సిలర్ విమలమ్మలతో కలిసి ప్రారభించారు. వార్డు ప్రజల తరుపున ఎమ్మెల్యేకు కౌన్సిలర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, సోమశేఖర్రెడ్డి, జాకీర్ హుసేన్, నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో వాష్ రూములు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఎన్నో సంవత్సరాల నుండి విద్యార్థినులకు అవసరమైన వాష్‌రూములను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి, కార్పొరేట్ సంస్థ లారస్ ఎమ్మెన్సీ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో రూ. 20 లక్షల వ్యయంతో అధునాతనంగా నిర్మించారు. ఈ వాష్ రూంలను ఆ సంస్థ ప్రతినిధి సౌమ్య చావ, ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మహిళా విద్యార్థినులకు అవసరమైన వాష్ రూములు ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహకారం అందించిన లారస్ కంపెనీ సౌమ్య చావకు సీఈఓ చావ సత్యనారాయణకు కళాశాల విద్యార్థుల తరువున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఏపీఎస్ పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి, స్థానిక కౌన్సిలర్ శేకిరెడ్డి అనురాధ, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ కౌన్సిలర్లు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళారెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాష్ రూమ్‌లను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. శనివారం ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ప్రజలు నుంచి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

మెట్ట పంటలు వేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - మహానంది : రైతులు మెట్ట పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని బొల్లవరం గ్రామంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. తెలుగు గంగ కాల్వకు వారబందీ పద్ధతిలో భాగంగా రెండో విడత తాగు, సాగుకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. కెసి ఆయకట్టుకు కూడా నీటిని విడుదల చేశామన్నారు. అనంతరం గ్రామంలో వేసిన వరి పైర్లను ఏవో పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వీఆర్వో చలమయ్య, రైతులు పాల్గొన్నారు.

రహదారి బ్రిడ్జికి రంధ్రాలు

ప్రజాశక్తి - సంజామల : మండలంలోని సంజామల నుంచి ముదిగేడుకు వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డుకు కొత్తపేట వద్ద బ్రిడ్జికి రంధ్రాలు పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. అధికారులు చాలా రోజుల నుంచి రంధ్రాలను చూస్తున్నా పట్టించుకోవడంలేదని కొత్తపేట, యగ్గోని, సంజామల గ్రామాల వాహనదారులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎన్నోసార్లు రాత్రిపూట మోటార్ సైకిల్‌పై వెళ్లేవారు కింద పడి గాయాలపాలయ్యారని ప్రయాణికులు రామయ్య, హుస్సేన్ పీరా, పుల్లయ్య తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బ్రిడ్జికి పడిన రంధ్రాలకు మరమ్మతులు చేసి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

కొత్తపేట వద్ద బ్రిడ్జికి రంధ్రాలు పడిన దృశ్యం

కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ, టిడిపి నాయకులు ,పెట్రోల్ బంకు కూడలిలో ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి, టిడిపి నాయకులు

మహానంది : నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

నంద్యాల రూరల్ : దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

ధనార్జనే ధ్యేయంగా వైసిపి పాలన : టిడిపి

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన ధనార్జనే ధ్యేయంగా కొనసాగుతోందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అవుకు పట్టణంలో రిలే నిరాహార దీక్షలను శనివారం నిర్వహించారు. దీక్షలకు మండలంలోని గ్రామాల నుండి కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సంఘీభావంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించటం తథ్యమని జోస్యం చెప్పారు. దీక్షలకు ఎంహెచ్పిఎస్, రాయలసీమ విద్యార్థి సంఘం మద్దతు ప్రకటించి వైసిపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు ఐవి పకీర రెడ్డి నిమ్మరసం ఇచ్చి బిసి జనార్దన్ రెడ్డి దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ మండల నాయకులు ఎస్ రామకృష్ణారెడ్డి, ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షుడు రమణ నాయక్, టిడిపి మండల నాయకులు మద్దిలేటి, దంతల రమణ, మురళీకృష్ణ, ఐవి ఉగ్ర సేనారెడ్డి, కాట్రెడ్డి మల్లి కార్జునెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మహానంది** : వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రాబోతుందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మహానందిలోని ఈశ్వర్ నగర్‌లో మండల టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్ను రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు ఉల్లి మధు, మహానంది ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, నాయకులు క్రాంతి యాదవ్, అస్లాం భాష, కాకర్ల శివ, శీను పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 4వ రోజు కొనసాగాయి. కాపు సంఘ నాయకులు దీక్షలకు మద్దతు తెలిపారు. **ఆళ్లగడ్డ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ భర్త భార్గవరామ్ ఆధ్వర్యంలో బాబుకు అండగా మేము సైతం అంటూ జరిగిన దీక్షలలో రుద్రవరం టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు ముత్తలూరు రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు పోలా గురుమూర్తి, లక్ష్మీకాంత్ యాదవ్, మాజీ ఎంపిటీసీ సత్యం రాజు, అల్లాడి శేఖర్, డీలర్ నరసింహారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కక్షతో సాధింపుతో చంద్రబాబుపై అక్రమ కేసు : మాజీ ఎమ్మెల్యే

బనగానపల్లె : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుతో చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం నుండి పెట్రోల్ బంకు కూడలి వరకు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చంద్రబాబుపై అక్రమ కేసుకు నిరసనగా నాయకులు కార్యకర్తలు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. పెట్రోల్ బంకు కూడలిలో ధర్నా నిర్వహించారు. టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్ ,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, రాయలసీమ సలాం, అన్వర్ సాహెబ్, టిప్ టాప్ కలాం, నందవరం వెంగన్న పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ఆత్మకూరులో టీడీపీ నేతలు నాలుగవ రోజు రిలే దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, సీనియర్ న్యాయవాది, మాజీ సర్పంచ్ కంచర్ల గోవింద రెడ్డిలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని ఆరోపించారు. పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు నాఫుర్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద 3వ రోజు సామూహిక రిలే నిరాహార దీక్షల్లో నందికొట్కూరు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి జయసూర్య, టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, అబ్బర్వర్ దేవల్ల మురళి,భాస్కర్ రెడ్డి, ముత్తు జావలి, షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్ హుస్సేన్, పలుచాని మహేశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గని, గోవర్ధనగిరి, నిమ్మకాయల రాజు, కళాకర్ ప్రభు కుమార్ ,బ్రహ్మయ్య, శ్రీనివాసులు, మాసుము, రవి చౌదరి, ప్రవీణ్ రగడ, పాలమారి నాగరాజు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల వద్దకే పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందికొట్కూరు

పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. శనివారం నందికొట్కూరు మండలంలోని వడ్డేమాన్ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్థర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపగడప దగ్గరికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. సమస్యలు ఉంటే తక్షణమే అధికారులను పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ శుకూర్, కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి, బ్రాహ్మణకొట్కూరు యువ నాయకులు ఉదయ కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు శనివారం ముగిసినట్లు ఎస్‌జిఎఫ్ మండల కోఆర్డినేటర్ టి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అండర్ 14 విభాగంలో కబడ్డీ పోటీలలో నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు మొదటి స్థానంలో నిలవగా, వాలీబాల్ పోటీలలో మొదటి స్థానంలో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు నిలిచారు. ఖోఖో, బాల్ బ్యాట్మెంటన్ , త్రో బాల్ పోటీలలో మొదటి స్థానంలో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు, స్థానంలో ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారులు నిలిచారు. టెన్నికాయి పోటీలలో మొదటి స్థానంలో నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు నిలిచారు. యోగాలో మొదటి స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ క్రీడాకారులు నిలిచారని టి కృష్ణ తెలిపారు. అండర్ 17 పోటీలలో కబడి పోటీలలో మొదటి స్థానంలో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు, తదితర క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తాలూకా స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. **కొత్తపల్లి :** నియోజకవర్గం స్థాయి పోటీలకు దుద్యాల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ న్న, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

వైసిపి పాములపాడు అధ్యక్షుడిగా గండగారి రామలింగేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మండల వైసీపీ నాయకులు జి రామలింగేశ్వర రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా శనివారం నాడు రామలింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా తనకు బాధ్యతలు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. పార్టీ అధ్యక్షునిగా రామలింగేశ్వర రెడ్డికి రావడం పట్ల మండలంలోని వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మాట్లాడుతున్న సీఐ దివాకర్ రెడ్డి

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి : సిఐ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

సుండి పెంట కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా మత్తు పదార్థాలపై వస్తున్న పుకార్లపై పదవ తరగతి విద్యార్థు లకు మత్తు పదార్ధాల పై స్థానిక సీఐ దివాకర్ రెడ్డి శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ మత్తు పదార్థాల పై మనసు పెట్టవద్దని విద్యార్థులకు తల్లిదండ్రులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.

మనస్థాపంతో టిడిపి మహిళా కార్యకర్త మృతి

ప్రజాశక్తి - కొత్తపల్లి



మృతి చెందిన చెన్నమ్మ

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో మనస్థాపానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్తపల్లి మండలం జి వీరాపురం గ్రామానికి చెందిన రుక్కం చెన్నమ్మ (68) చంద్రబాబు అరెస్ట్‌తో దిగులు చెందుతూ మనస్థాపానికి గురై గుండె నొప్పి వచ్చి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు గత కొన్ని ఏళ్లగా ముసలమడుగు గ్రామంలో ఉన్న తన కూతురు వద్ద ఉండేది. అయితే టీవీలలో వస్తున్న చంద్రబాబు అరెస్టు వార్తలను చూస్తూ గుండె నొప్పి వచ్చి చనిపోవడం జరిగిందని పేర్కొన్నారు. మృతురాలు టిడిపి కార్యక్రమాల్లో పాల్గొంటూ మొదటినుంచి టిడిపి కార్యకర్తగా ఉండేది. మండలంలో ఉన్న టిడిపి నాయకులు పలువురు మృతురాలికి నివాళులర్పించారు.

ప్రముఖ బట్టల వ్యాపారి మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రముఖ బట్టల వ్యాపారి గోపాల్ స్కిల్స్ ప్రొప్రైటర్ సుంకు గోపాల్ (63) శనివారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాష మృతుదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబీలకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలోటిఎస్టీయూసి ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, కొలిమిహుస్సేన్ వలి, కొలిమి షరీఫ్, హనీఫ్, సుబ్బారావు, రమేష్, మధు, ఆశ్రఫ్ , నాగూర్, అక్బర్, రఫీ తదితరులు ఉన్నారు

వివాహ వేడుకలో మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలో సియస్ఐ టికెల్ హాలు నందు శనివారం నాడు ఏసురత్నం కుమారుడు రాజీవ్ ప్రసాద్ వివాహ వేడుకలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వది ంచారు. కౌన్సిలర్‌లు అబ్దుల్ రవూఫ్, లాలు ప్రసాద్, కాటెపోగు చిన్న రాజు, టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అవినీతి : సిపిఎం

ప్రజాశక్తి - ప్యాపిలి

హామీ పీడీ కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంత్రి అనుచరులు అవినీతికి పాల్పడ్డారని, విచారణ చేసి సొమ్మును రికవరీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నక్కి శ్రీకాంత్, కోయలకొండ నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం డోన్ పట్టణంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిడి)కు నక్కి శ్రీకాంత్, కోయలకొండ నాగరాజు, రైతు సంఘం మండల అధ్యక్షులు నాగమద్దయ్య, ఐద్వా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు షమింబేగం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు మహబూబ్ బాషా, అశోక్,ఐద్వా పట్టణ అధ్యక్షురాలు అమృత పాల్గొన్నారు.

మట్టి వినాయకులతో పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

మాట్లాడుతున్న మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా

మట్టి వినాయకులతో వినాయక చవితి పండుగను చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలని మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా పేర్కొన్నారు. శనివారం నంద్యాల నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులతో మట్టి వినాయకులను తయారుచేసి ఉపాధ్యాయులకు, స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పర్యావరణహితం కోసం మట్టి వినాయక ప్రతిమలు పూజించాలని డిగ్రీ కళాశాల ఉపాధ్యాయురాలు వసుంధర పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రం అధ్యాపకురాలు వసుంధర విద్యార్థులతో మట్టితో పర్యావరణహిత విగ్రహాలను తయారు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కళాశాల నుండి పెట్రోల్ బంక్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వి విజయ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గడివేముల :** మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బూజునూరు మండల పరిషత్ చెందిన పాఠశాల విద్యార్థులు వినాయకున్ని మట్టితో తయారు చేసి.. మట్టి వినాయకునీపై శనివారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను గ్రామ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డికి, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చెందిన విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని కేజీ రోడ్డు మీద ఆవుల సంఘం ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో శనివారం ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ విధంగా ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేయడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

ఈనెల 30 నుండి చేపట్టే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో గోపికృష్ణ కోరారు. శనివారం నాడు మెడికల్ ఆఫీసర్లకు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ సిబ్బంది, ఎంఈఓ, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. వాలంటరీలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సర్వే నిర్వహించి హెల్త్ ప్రాబ్లం ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి గ్రామంలో నిర్వహించే హెల్త్ క్యాంపుకు వారిని తీసుకురావాలన్నారు. విధుల పట్లనిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయన్నారు.

కెసి కెనాల్‌కు నీటి విడుదల

- ఎమ్మెల్యే ఆర్థర్‌కు రైతులు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మల్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా శనివారం నాడు కే.సి.కెనాల్‌కు నీటిని విడుదల చేశారు. నంద్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు జరిగిన జిల్లా నీటిపారుదల శాఖ ముఖ్య అధికారుల సమావేశానికి ఎమ్మెల్యే ఆర్థర్ హాజరై నందికొట్కూరు నియోజకవర్గంలోని రైతులకు నీటి విడుదల అవసరం గురించి చర్చించి నీరు విడుదల చేయించరాని, నీటిపారుదల శాఖ అధికారులకు, ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

నీరు విడుదల అవుతున్న దృశ్యం

అన్ని రాజకీయ పార్టీలూ సహకరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

అన్ని రాజకీయ పార్టీల సహకారంతోనే ప్రశాంత ఎన్నికలు సాధ్యమని ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ హరినాథ్ రావు అధ్యక్షతన శనివారం అన్ని రాజకీయ పార్టీలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు పోలింగ్ కేంద్రాల మార్పు సంబంధించి చర్చించారు. రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో రెండు పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికే 1350 పైగా ఓటర్లు ఉన్నారని, రాబోయే రోజులలో ఈ బూత్‌లలో ఓట్ల సంఖ్య 1500 దాటుతుందన్నారు. ఇలాంటి బూత్‌లను రెండుగా వీడదీయాల్సి ఉంటుందని రాజకీయ పార్టీల నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే దొర్నిపాడు మండలం సంబంధించి బుర్రారెడ్డి పల్లెలో పోలీస్ స్టేషన్, పాఠశాల గది బాగాలేదని, కాబట్టి సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మార్పు చేయాలని ప్రతిపాదన వచ్చిందన్నారు. చాగలమర్రి మండలం డి.వనిపెంటలో ఒక పోలింగ్ కేంద్రం బాగాలేదని, సమీపంలో ఉన్న సచివాలయంలో మార్చాలని, గోవిందపల్లెలో ప్రస్తుతం ఎస్పిజి స్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటిని సమీపంలో ఉన్న ఎస్పిజీ కళాశాల భవనాల్లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. సమావేశంలో తహసిల్దారులు రవీంద్ర ప్రసాద్, సుభద్రమ్మ, షేక్ మొహిద్దీన్, జయ ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి మళ్ళీ అవకాశం ఇస్తే రాష్ట్రం నాశనం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఒక్క అవకాశం అని చెప్పి ముఖ్యమంత్రి అయిన జగన్ రాష్ట్రంలో ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తే రాష్టం సర్వనాశన మవుతుందని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన సుండిపెంటలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. ప్రస్తుతము సున్నిపె ంటల్లోని మారుమూలనే 2015న పాలిటెక్నిక్ కళాశాలను సీమన్స్ కంపెనీ తరపున ఆరు మంది శిక్షకులచే ఆరు ల్యాబ్లను ఏర్పాటు చేసి 1380 మందికి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణను ఇచ్చారని వివరించారు. ఈయన వెంట స్థానిక టిడిపి నాయకులు జంకె రామసుబ్బారెడ్డి, ఏ. సుబ్బారావు, శ్రీశైలం రమణ, శ్రీనివాసరెడ్డి,రూపాస్, ఉమామహేశ్వరరావు, సురేష్, పీరా, శ్రీను, రమణ మహిళలు ఉన్నారు.

వైసిపి పాలనకు ఓటుతో బుద్ధి చెప్పండి : టిడిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో కుట్రపూరిత, అరాచకపరి పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య అన్నారు. శనివారం బేతంచెర్ల మండలం సీతారామపురం, సంకలపురం, ఎం బాయ్ గ్రామ పంచాయ తీలకు సంబంధించిన టిడిపి నాయకులు బూత్ కన్వీనర్లతో గృహ సారథులతో సమావేశ నిర్వహించారు. మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో సైకో పాలన కొనసాగుతోందని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ మోకాళ్లపై నిలుచుని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ బుగ్గనపల్లి రమేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, కౌన్సిలర్ రామాంజనేయులు, యూనిట్ ఇంచార్జ్ శశి కుమార్ అప్ప, రుద్రవరం కృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి - గడివేముల

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న దస్తగిరమ్మను, కరిమద్దల గ్రామంలో మండల పరిషత్ పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు నిర్మల జ్యోతిను, బూజునూరు మండల పరిషత్ పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న జిల్లా స్థాయిలో అవార్డు పొందిన ఉపాధ్యాయుడు రవిలను మండల విద్యాధికారి విమల వసుంధర దేవి ఆధ్వర్యంలోఎంఆర్‌సి భవనం నందు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విమల వసుంధర దేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ స్థాపకులని వీరు శిలను సిద్ధంగా మారుస్తారని పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఒక ఉపాధ్యాయులే అన్నారు. ఏపీటీఎఫ్ నాయకులు శ్రీనివాసులు, ఓబయ్య, సుబ్బరాయుడు, అబ్దుల్, రావోఎఫ్, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానిస్తున్న దృశ్యం

పత్రిక ప్రకటన

రాజశ్రీ జావియర్ సివిల్ జడ్జి, నందికొట్కూరు

ఓ.యస్ నెం. 299/2021

యన్. ఎల్లస్వామి,
S/o ఆంజనేయులు, నందికొట్కూరు .... వాది

-వర్సెస్-

జి. ప్రసాద్ రావు, S/o జి. నాగేంద్రరావు,
ఇ.నెం. 15/12డి/103/2(1), సాయిబాబ పేట,
నందికొట్కూరు, ప్రస్తుత నంద్యాల జిల్లా ... ప్రతివాది

పై దావా నందు వాది తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ నిమిత్తం పై కోర్టు నందు దావా దాఖలు చేసుకొనియున్నారు. ఇందుకు గాను తేదీ: 18-09-2023 న ప్రతివాది హాజరు కొరకు వాయిదా పై కోర్టు వారు వేసినారు. ఇందుకు ఎమైన అక్షేపణలు వున్నచో, ప్రతివాది ప్రత్యక్షంగాని, పరోక్షంగా గాని హాజరుకావలెను. లేనిచో కోర్టు వారు వాది పరంగా సరియైన న్యాయం చేయగలరు.

పై కోర్టు వారి అనుమతితో

వాయిదా తేది : 18-09-2023

వి.యన్. సత్యనారాయణ
వాదిపరం అడ్వకేట్,
నందికొట్కూరు.
సెల్ : 9440205009

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No.44/2022 In O.S. No.84/2022

యర్రం నరసింహారెడ్డి, S/o. పుల్లారెడ్డి,
వయసు 50 సం॥, H.No. 2-19, టి.లింగందిన్నె గ్రామం, రుద్రవరం మండలం, (కర్నూలు జిల్లా) నంద్యాల జిల్లా. ... D.Hr

V/S

సోమల రామసుబ్బారెడ్డి, Died by his LRs
1) సోముల శివప్రసాద రెడ్డి, S/o. లేట్ రామ సుబ్బారెడ్డి, వయస్సు 35 సం॥, H.No. 3-8, గుల్లదుర్తి గ్రామం, కోవెలకుంట్ల మండలం (కర్నూలు జిల్లా) నంద్యాల జిల్లా.
2) అన్నం శ్రీదేవి, W/o. శ్రీనివాస రెడ్డి,
D/o. లేట్ సోముల రామసుబ్బారెడ్డి, వయస్సు 38 సం॥, బృందావన్ కాలని, ఆళ్లగడ్డ గ్రామం మరియు మండలం, (కర్నూలు జిల్లా) నంద్యాల జిల్లా. .... J.Drs

JDrs కు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు

DHr, JDrs అయిన మీ పై డిక్రీ బాకీ వసులు కోరి E.P. దాఖలు చేసి ఉన్నందున సదరు E.P. లో మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 17-10-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా కాని, మీ వకీలు ద్వారా కానీ హాజరై మీ అక్షపణలు తెలిపుకోవలెను. లేని యెడల నీకు పరోక్షంగా E.P. తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా :17-10-2023

ఇట్లు
బి. నీలకంఠేశ్వరం
DHr తరపున అడ్వకేట్,
ఆళ్లగడ్డ.

OFFICE OF THE BETHAMCHERLA NAGARAPANCHAYAT
E-PROCUREMENT TENDER NOTICE

The Municipal Commissioner, Bethamcherla Nagarapanchayat, Nandyal Dist. Andhra Pradesh, State, inviting Tenders vide, Tender Notice No.
Roc No. 375/ Addtional Funds (Special grants) 2020-21/2024-E1, Dated: 16-09-2023 in Bethamcherla Nagarapanchayat.

1. Total No. works : 5 works under Special Grant 2021-22.
2. Total value of works : 19 Lakhs under Special Grant - 2021-22.
3. Name of works : Laying of cc Roads and CC Drain in various Places in Bethamcherla NP

The Second call Bid can Download on AP e-Procurement portal from 19-09-2023 to 26-09-2023 (15.30 Hrs).
Due date for submission of bid 26-09-2023 @ (16:00Hrs)
Bid Opening Date : 26-09-2023 @ (16:30 Hrs)
Please visit **www.apeprocurement.gov.in** portal for further details.
Name & Address of the officers to Contact :
Municipal Commissioner : 9110520903
Municipal Engineer : 9490210543

MUNICIPAL COMMISSIONER
Bethamcherla Nagarpanchayat.